
RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 331 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 21, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 25 వరకు ఎడ్‌సెట్ గడువు పొడిగింపు

హైదరాబాద్,ఏప్రిల్20(వెలుతురు): రాష్ట్రంలోని బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు గురువారంతో ముగిసింది. అయితే అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తుల గడువును ఏప్రిల్ 25వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని, తమకు దగ్గర్లో ఉన్న పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నరల్, బీసీ విద్యార్థులు రూ.700, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 30వ తేదీన దరఖా స్తులను ఎడిట్ చేసుకు నేందుకు అవకాశం కల్పించారు. మే 5వ తేదీ నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎడ్‌సెట్‌ను మే 18న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహిస్తారు. ఎడ్‌సెట్‌ను గతంలో ఉస్మానియా వర్సిటీ నిర్వహించింది. ఈ ఏడాది నల్లగొండలోని మహాత్మాగాంధీ వర్సిటీకి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

TS EDCET



## నిమ్స్ విస్తరణకు త్వరలో
# కెసిఆర్ శంకుస్థాపన

- కొత్తగా 2,000 పడకలతో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు
- నగరంలో కొత్త ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం
- త్వరలో న్యూట్రిషియన్ కిట్ల అందచేత
- వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు): నిమ్స్ దవాఖాన విస్తరణ పనులకు సీఎం కేసీఆర్ వచ్చే నెలలో శంకుస్థాపన చేయనున్నట్టు రాష్ట్ర వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కొత్తగా 2,000 పడకలతో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందించే లక్ష్యంతో విస్తరణ పనులను చేపడుతున్నామని చెప్పారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్‌ను గురువారం మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. నగరం నలువైపులా గచ్చిబౌలి, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో నిర్మించనున్న టిమ్స్ దవాఖానల పనులను వేగవంతం చేస్తామన్నారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలకు పేదల ఆరోగ్యం పట్టలేదని మండిపడ్డారు. బ్రిటిష్ కాలంలో, నిజాం కాలంలో ఏర్పాటు చేసిన గాంధీ, ఉస్మానియా, నిమ్స్ తప్ప ఏడు దశాబ్దాల పాలనలో ఒక్క సూపర్ స్పెషాలిటీ దవాఖాన కట్టలేదని మండిపడ్డారు. కానీ.. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించేందుకు కొత్తగా నాలుగు టిమ్స్ (4 వేల పడకలు) నిర్మిస్తున్నారని, నిమ్స్ దవాఖాన విస్తరణ (2 వేల పడకలు)



చేపట్టారని తెలిపారు. తద్వారా ఏకంగా ఆరువేల పడకలు అదనంగా అందుబాటులోకి రానున్నట్టు వెల్లడించారు. దీంతోపాటు వరంగల్‌లో ఏర్పాటు చేస్తున్న హెల్త్ సిటీ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. అత్యవసర సమయాల్లో ఉత్తమ వైద్యం అందించేందుకు ట్రామా కేర్ సెంటర్లను బలోపేతం చేయనున్నట్టు మంత్రి తెలిపారు. లెవల్ 1, 2, 3గా వర్గీకరించి అత్యాధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. కార్పొరేట్ తరహాలో అత్యవసర సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గర్భిణులు, పుట్టబోయే పిల్లల ఆరోగ్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ఒకటి రెండు

మిగతా... 2లో

## వేసవి రద్దీతో
# మెట్రో స్టేషన్లు కిటకిట

- భారీగా పెరిగిన ప్రయాణికుల సంఖ్య
- సర్వీసులు పెంచాలని వినతి

హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు): హైదరాబాద్ మెట్రో రికార్డ్ బ్రేక్ చేసింది. మెట్రో స్టేషన్లకు ప్రయాణికులు పోటెత్తుతున్నారు. రోడ్లపై పెరుగుతున్న రద్దీతోపాటు ఎండాకాలం కావటంతో.. అందరూ మెట్రో వైపు చూస్తున్నారు. మెట్రోల అయితే ఎసిలో ప్రయాణించవన్న ఆలోచనతో ప్రయాణికుల మెట్రోకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అన్ని మెట్రో స్టేషన్లలో రద్దీ ఏర్పడింది. నాగోలు టూ రాయదుర్గం రూట్ అయితే రైల్లో ఎక్కేందుకు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.నాగోలు స్టేషన్ ప్రయాణికులతో నిండిపోయింది. ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారు.

మిగతా... 2లో





## ప్రపంచానికి బుద్ధుడిని
# అందించిన ఘనత

- శాంతి సందేశం మన విధానం : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ప్రజా మంటలు): ప్రపంచానికి భారతదేశం యుద్ధాన్ని అందించలేదని, బుద్ధుడిని అదించిందని తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ. శాంతిసందేశం ఇచ్చిన గొప్పదేశం భారత్ అన్నారు. గౌతమ బుద్ధుని గొప్ప బోధనలు శతాబ్దాలుగా లెక్కలేనన్ని మంది ప్రజలను ప్రభావితం చేశాయని అన్నారు. ఢిల్లీలోని గ్లోబల్ బౌద్ధ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ప్రపంచం నేడు యుద్ధం, అశాంతితో బాధపడు తోందన్న మోడీ.. అయితే శతాబ్దాల క్రితం బుద్ధుడు దీనికి పరిష్కారం చెప్పాడని అన్నారు. బుద్ధుని మార్గమే భవిష్యత్తు, స్థిరత్వానికి మార్గమని ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. బుద్ధ బోధనల నుండి ప్రేరణ పొందిన భారతదేశం ప్రపంచ సంక్షేమం కోసం కొత్త కార్యక్రమాలను తీసుకుంటోందని చెప్పారు. ప్రజలు, దేశాలు తమ ప్రయోజనాలతో పాటు

మిగతా... 2లో

## ఢిల్లీలో యాపిల్ రెండో స్టోర్

- సాకేత్‌లో ప్రారంభించిన టిమ్ కుక్
- స్టోర్ చూడ్డానికి భారీగా తరలివచ్చిన జనం

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ప్రజా మంటలు): యాపిల్ ఎట్టకేలకు దేశ రాజధాని ఢిల్లీలో తన రెండవ అధికారిక రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. ఢిల్లీలోని సాకేత్‌లోని సెలెక్ట్ సిటీవాక్ మాల్‌లో గురువారం తెల్లవారుజామున స్టాల్‌ను టిమ్ కుక్ ప్రారంభించారు. దుకాణాలు కూడా సరిగా తెరుచుకోకముందే ఆపిల్ స్టోర్ ముందు ఓపెనింగ్ ను చూసేందుకు జనం తరలివచ్చారు. అనంతరం భారతదేశపు రెండవ ఆపిల్ స్టోర్‌ను టెక్



దిగ్గజం సీఈవో టిమ్ కుక్ ప్రారంభించారు. ఇది చూసేందుకు అనేక మంది ప్రజలు క్యూలో నిలబడ్డారు. కుక్ కస్టమర్‌లను స్వాగతించగా.. ఉదయం 10 గంటల ప్రాంతంలో అభిమానులతో ఫొటోగ్రాఫ్‌లు దిగుతూ అందర్నీ ఆకర్షించారు. ఒక రోజు క్రితమే ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఆపిల్ మొదటి స్టోర్‌ను ప్రారంభించిన

మిగతా... 2లో



## కొత్తగా 12,591 కరోనా
# కేసులు నమోదు

- కేరళలో 11మంది మృత్యువాత
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌కు పాజిటివ్

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ప్రజా మంటలు): దేశంలో కరోనా కేసులు రెండురోజుల క్రితం తగ్గినా.. మళ్లీ వ్యాప్తి పెరిగి అధికంగా కేసులు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో 12,591 కొత్త కరోనా కేసులు నమోదై.. ఎనిమిది నెలల గరిష్టానికి చేరాయని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ గురువారం వెల్లడించింది.

మిగతా... 2లో

## ఆరుతడి పంటలతో
# లాభాలు ఆర్జించండి

- తెలంగాణ ప్రభుత్వానికి సహకరించండి
- దేశంలో 24 గంటల కరెంట్ అందిస్తున్నది మనమే
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు): వ్యవసాయ రంగం బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎక్కడా లేనివిధంగా రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ అందిస్తున్న ఏకైక రాష్టరం తెలంగాణ మాత్రమేనని అన్నారు. తెలంగాణ లాగా ఇతర రాష్ట్రాల్లో బిజెపి ఎందుకు ఈ పనిచేయలేక పోతున్నదో నిలదీయాలన్నారు. అలాగే అనేక విధాలుగా రైతాంగానికి అండగా నిలిచినట్లు పేర్కొ న్నారు. రైతులు ఆరుతడి, వాణిజ్య పంటలు


మిగతా... 2లో



## రాష్ట్రాల ఖజానాను
# దెబ్బతీస్తున్న ఉచితాలు

- నగదు పందేరంతో ఆర్థికంగా దివాళా
- హెచ్చరికలను పట్టించుకోని పాలకులు


న్యూఢిల్లీ,ఏప్రిల్20 (ప్రజా మంటలు): నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా..వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను



అనుసరిస్తున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పక తప్పదు. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజా నాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ధి అని దేశాన్ని మభ్యపెడుతు న్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది.

మిగతా... 2లో

## ప్రజానాడి






## ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సింగల్ విండో చైర్మన్
# గోలి రాజేశ్వరరావుకు హైకోర్టు స్టే

ఎల్కతుర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని సింగల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణపై హైకోర్టు స్టే ఇవ్వడం జరిగినది ఈరోజు ఇందుకు మూల కారణం ఏమిటంటే ఆరోపాలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై రేపు అతని ఆస్తులు వేలంపాట వేయడానికి సింగల్ విండో కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. అందుకుగాను అతను హైకోర్టు నుండి స్టే తీసుకున్నాడు. హైకోర్టు నుండి స్టే ఇవ్వడంతో ఆయన కార్యకర్తలు బాణసంచాలు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం జరగబోయే వేలంపాట రద్దు జరిగినందుకు తన కార్యకర్తలు తన వెంట ఉన్నంతకాలం నాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని గోలి రాజేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.

## ఆర్మీ వాహనంలో
# మంటలు

నలుగురు జవాన్ల దుర్మరణం

శ్రీనగర్,ఏప్రిల్20(ప్రజా మంటలు): జమ్ముకశ్మీర్‌లోని పూంచ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. తోతావాలి గల్లీలో ఆర్మీ వాహనంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు జవాన్లు దుర్మరణం పాలయ్యారు. పలువురికి తీవ్రగా యలయ్యాయి. రోడ్డుపై ఆర్మీ వెహికిల్‌లో మంటలు

మిగతా... 2లో



## అప్రూవర్‌గా దస్తగిరి..!

- అప్రూవర్‌గా మారడంపై హైకోర్టులో పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని దస్తగిరికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు): మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో నిందితుడు దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాల్ చేస్తూ వైఎస్ భాస్కర్‌రెడ్డి ,వివేకా పీఏ కృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. దస్తగిరి




బెయిల్ రద్దు చేయాలని, దస్తగిరిని సీబీఐ అధికారులు అప్రూవర్‌గా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు రాగా.. దస్తగిరిని అప్రూవర్‌గా మార్చవద్దని భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు విన్న కోర్టు.. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు

మిగతా... 2లో

## మోడీకి కశ్మీర్ చిన్నారి లేఖతో విద్యాశాఖలో కదలిక

### పాఠశాలను 91 లక్షలతో అభివృద్ధికి శ్రీకారం

**శ్రీనగర్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** జమ్మూ-కశ్మీరుకు చెందిన ఓ విద్యార్థిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖ వల్ల సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆమె కోరిక ప్రకారం ఆమె చదువుతున్న పాఠశాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.





మోదీకి ఆమె పంపిన వీడియో సందేశం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ధువా జిల్లాలోని మారుమూల గ్రామం లోహాయ్- మల్హార్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న సీరత్ నాజ్ మోదీకి ఇటీవల ఓ లేఖను రాసిన సంగతి తెలిసిందే. తాను చదువుతున్న పాఠశాల దుస్థితిని ఆమె వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలలోని ప్రిన్సిపాల్ గది, సిబ్బంది గది, మరుగుదొడ్డి, పాఠశాల ఆవరణ వంటివాటిలో కలియదిరుగుతూ, వాటి దుస్థితిని వివరిస్తూ ఆమె ఓ వీడియోను చిత్రీకరించింది. దానిని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. దేశ ప్రజల మాట వినే మోదీ గారూ, నా మాట కూడా వినండి. నేను మీతో ఓ మాట చెప్పాలనుకుంటున్నాను. మా పాఠశాలలో సదుపాయాలు లేవు. నేలపై దుమ్ము, ధూళి విపరీతంగా ఉన్నాయి. దానిపై కూర్చుంటే బట్టలు మురికి అయిపోతున్నాయి. మా అమ్మ మందలిస్తోంది. మా కోసం మంచి పాఠశాలను నిర్మించండని ఆమె మోదీని కోరింది. ఈ వీడియో వైరల్ అవడంతో జమ్మూ పాఠశాల విద్య సంచాలకుడు రవిశంకర్ శర్మ ఆ పాఠశాలను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈ పాఠశాలను ఆధునికంగా తీర్చిదిద్దడం కోసం రూ.91 లక్షలతో ఓ ప్రాజెక్టును మంజూరు చేశామని చెప్పారు. అయితే కొన్ని పరిపాలనాపరమైన అనుమతుల కోసం ఎదురు చూస్తున్నందువల్ల ఈ ప్రాజెక్టు ప్రారంభం కాలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించామని చెప్పారు. పాఠశాలను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని చెప్పారు. జమ్మూ ప్రావిన్స్‌లోని అన్ని జిల్లాల్లోనూ కొత్తగా 1,000 కిండర్‌గాటర్లను నిర్మించడం ప్రారంభించామని చెప్పారు. రానున్న మూడు, నాలుగేళ్ళలో ఈ ప్రావిన్స్‌లోని 10 జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాలో 250 చొప్పున కిండర్‌గాటర్లను నిర్మిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో సీరత్ నాజ్ స్పందిస్తూ, తన వీడియో వల్ల తన పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభం కావడం చాలా సంతోషకరమని చెప్పింది. తాను ఐఏఎస్ అధికారిని కావాలని కోరుకుంటున్నానని తెలిపింది.

## వేసవి రద్దీతో మెట్రోస్టేషన్లు కిటకిట

**మొదటిపేజీ తరువాయి..**

స్టేషన్లు ఫుల్ అయ్యి.. మెట్లపై వరకు నిల్చున్నారు ప్రయాణికులు. ఉదయం సమయంలో ప్రతి ఐదు నిమిషాలకు ఒక రైలు నడుస్తుంది. ప్రస్తుతం నాగోలు, అమీర్ పేట రైల్వే స్టేషన్లలో పరిస్థితి చూస్తే.. నిమిషానికి ఒక రైలు నడిపినా ప్రయాణికులు సంఖ్య తగ్గేలా లేదు. ఎండాకాలం ప్రారంభం అయినప్పటి నుంచి సర్వీసుల సంఖ్య పెంచింది మెట్రో. అయినా రద్దీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా నాగోలు, ఎల్బీనగర్, దిల్ షుఖ్ నగర్, కూకట్ పల్లి నుంచి ప్రాంతాల నుంచి ఉద్యోగ, వ్యాపారాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారు.. ఎండాకాలం కావటంతో చల్లగా మెట్రో వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. ముంబై, జపాన్ దేశాల్లో రెగ్యులర్‌గా కనిపించే దృశ్యాలు ఇప్పుడు హైదరాబాద్ మెట్రో కని పించటం విశేషం. మెట్రో ప్రారంభం అయిన కొత్తగా.. ఎలా ఉందో చూడ్డానికి జనం ఎగబడ్డారు.. మళ్లీ అలాంటి సిట్యువేషన్ రెగ్యులర్ రోజుల్లో కనిపించటం విశేషం. కరోనా సమయంలో పీక్‌లో రోజూవారీ ప్రయాణికుల సంఖ్య మూడు లక్షలు దాటింది. మళ్లీ ఇప్పుడు అది నాలుగు లక్షలకు రీచ్ అయినట్లు లెక్కలు చెబుతున్నారు. ఎండా కాలం.. ప్రస్తుతం ఐదు లక్షల మంది వరకు రోజువారీగా మెట్రో ప్రయాణిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మెట్రో స్టేషన్లలో నెలకొన్న రద్దీతో సర్వీసులు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మేరకు మెట్రో అధికారులు సర్వీసుల సంఖ్య పెంచుతారా అన్నది చూడాలి.

## ఢిల్లీలో యాపిల్ రెండో స్టోర్

**మొదటిపేజీ తరువాయి..**

ఆయన..తాజాగా ఢిల్లీలో రెండో స్టోర్ ను ఓపెన్ చేసి వార్తల్లో నిలిచారు. ఐఫోన్ తయారీదారు ప్రపంచంలోని రెండవ అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నందున టిమ్ కుక్ ఏప్రిల్19న ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. చివరిసారి 2016లో భారత్ ను సందర్శించిన కుక్.. మళ్లీ ఇప్పుడు ముంబైలో ఆపిల్ స్టోర్ ప్రారంభించడానికి, ప్రధాని



మోడీని కలవడానికి ఇండియాకు వచ్చారు. అనంతరం యాపిల్ సాకేత్ ను సందర్శించే కస్టమర్లను కూడా కలిశారు. స్టోర్‌లో మొత్తం 70 మంది సభ్యులు పనిచేయనుండగా.. వారిలో సగం మంది మహిళలే కావడం గమనార్హం. ఈ బృందంలో భారత దేశంలోని18 వేర్వేరు రాష్ట్రాల నుండి వచ్చారు. 15 కంటే ఎక్కువ భారతీయ భాషలు మాట్లాడగల వ్యక్తులు ఉన్నారు.

## ప్రపంచానికి బుద్ధుడిని అందించిన ఘనత

**మొదటిపేజీ తరువాయి..**

ప్రపంచ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని మోడీ వెల్లడించారు.అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సహకారంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 20 , 21 తేదీల్లో గ్లోబల్ బౌద్ధ సదస్సును నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ బౌద్ధ సన్యాసులు, పండితులు, ప్రతినిధులు హాజరయ్యారు.

## నిమ్స్ విస్తరణకు త్వరలో కెసిఆర్ శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి..**

వారాల్లో రావ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మొత్తం 6.5 లక్షల మంది గర్భిణులకు ప్రయోజనం కలుగనున్నట్టు చెప్పారు. ఇందుకోసం బ్జడెట్లో సీఎం కేసీఆర్ రూ.250 కోట్లు కేటాయించారని చెప్పారు. ఇప్పటికే లక్ష కిట్లు జిల్లాలకు పంపించామని, మరో లక్ష కిట్లు సేకరిస్తున్నామని వెల్లడించారు. అవి రాగానే పంపిణీని ప్రారంభిస్తామని హరీశ్‌రావు ప్రకటించారు.

# ఆసరా పెన్షన్ల కోసం ఎదురుచూపు

### నిధులు లేవంటున్న అధికారులు




**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** జిల్లాల్లో కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరు కావడంలేదు. వివిధ విభాగాల్లో అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకోవడమే తప్ప అనుమతులు రావడం లేదు. ఇదేం టని అధికారులను ప్రశ్నిస్తే ప్రభుత్వం నుంచి అనుమతులు లేవు. ఇందుకు ఆర్థిక ఇబ్బందులే కారణమని స్పష్టమవుతోంది. పింఛన్ మొత్తాన్ని గణనీయంగా పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో కొత్త వారికి పెన్షన్ అందే పరిస్థితి లేకుండా పోయింది. నిరుపేదలకు ఆసరాగా ఉంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తమ కనీస అవసరాలు తీర్చు కునేందుకు ప్రభుత్వం ప్రతినెల ఆసరా పేరిట పింఛన్ విడుదల చేస్తోంది. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తాన్ని 2014 నుంచి గణనీయంగా పెంచుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014లో ఏర్పాటైన టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఆయా వర్గాలకు ఆసరా పింఛన్లను పెంచి అందిస్తోంది. అంతకముందు వృద్ధులు, వితంతువులు, తదితరులకు ఇచ్చే పింఛన్ మొత్తాన్ని ఏకంగా రూ.2000 వరకు పెంచారు. ఆ మేరకు ఆసరా పెన్షన్ల పథకం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. తెలంగాణ

ఆసరా పింఛన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీతకార్మికులు, ఎయిడ్స్ బాధితులు లబ్దిపొం దుతున్నారు. ఆసరా పథకానికి ప్రజల్లో మంచి ఆదరణ లభించడంతో 57 ఏళ్లవారికే ఇస్తామని ప్రకటించింది. ఇకపోతే వృద్ధులకు సహా ఆయా వర్గాలకు రూ.1000 ఉన్న ఆసరా పింఛన్‌ను రెట్టింపు చేస్తూ రూ.2016గా ఇస్తున్నారు. అలాగే వికలాంగులకు ఉన్న రూ.1500 పింఛన్‌ను రూ.3వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేరుకు తగిన విధంగా చేయూతనిస్తుండటంతో ప్రజల్లో మంచి స్పందన ఉంది. ప్రభుత్వం సూచించే అన్ని అర్హతలు ఉన్నందున తమకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలంటూ జిల్లాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిగ్ షాక్

### పరువనష్టం కేసులో పిటిషన్ డిస్మిస్

**సూరత్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిగ్ షాక్ తగిలింది. పరువు నష్టం కేసులో ఆయనకు చుక్కెదురైంది. రాహుల్ వేసిన పిటిషన్‌ను సూరత్ సెషన్స్ కోర్టు



డిస్మిస్ చేసింది. మోడీ ఇంటిపేరుపై వ్యాఖ్యలపై సూరత్ కోర్టు ఇటీవల రాహుల్ గాంధీకి రెండేళ్లు జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో తనకు విధించిన శిక్షపై స్టే విధించాలంటూరాహుల్ గాంధీ వేసిన పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం రోజున విచారణ జరగగా రాహుల్ పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈ కేసులో రాహుల్‌కు రెండేళ్ల పాటు జైలుశిక్ష పడటంతో ఎంపీ పదవిపై అనర్హత వేటుపడింది. గుజరాత్ హైకోర్టులో ఇదే కేసులో రాహుల్ పిటిషన్ వేయనున్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మోడీ ఇంటిపేరుతో వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ వ్యాఖ్యలను తప్పు పడుతూ గుజరాత్‌కు చెందిన బీజేపీ నేత పూర్ణేశ్ మోదీ కోర్టులో కేసు దాఖలు చేశారు. క్రింది కోర్టు తీర్పును నిలుపుదల చేయాలని, సస్పెండ్ చేయాలని ఆయన చేసిన వినతిని సెషన్స్ కోర్టు అంగీకరించలేదు. ఆయన అపీలుపై ఇరు పక్షాల వాదనలను ఏప్రిల్ 13న కోర్టు స్వీకరించింది. అనంతరం తీర్పును రిజర్వు చేసింది. ఈ తీర్పు గురువారం వెలువడింది. రాహుల్ గాంధీ 2019లో కర్ణాటకలోని కోలార్‌లో ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ, దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోందని ప్రశ్నించారు. దీనిపై గుజరాత్‌కు చెందిన పూర్ణేశ్ మోదీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో రాహుల్ గాంధీ దోషి అని కోర్టు తీర్పు చెప్పింది. ఆయనకు రెండేళ్ళ జైలు శిక్ష విధించింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఇది కక్షపూరిత చర్య అని కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సెషన్స్ కోర్టు రాహుల్ గాంధీ అపీలును అనుమతించినట్లయితే, ఆయనకు విధించిన శిక్ష, దోషిత్వ తీర్పును సస్పెండ్ చేసి ఉంటే, ఆయన లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ జరిగి ఉండేది.

# రాష్ట్రాల ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు

**మొదటిపేజీ తరువాయి..**

పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నారు. తెలంగాణలో కూడా అంతగా లేకున్నా కొంత నిర్మాణాత్మక కార్య క్రమాలకు పంచిపెట్టడం జరుగు తోంది. అయితే ఇందులో దుబారాను అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా వెళుతోంది. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఏపిలో అయితే ఇక అభివృద్ధి అన్నది ఏ మాత్రం కనిపించడం లేదు. దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు ఆందోళన కలిగిస్తున్నాయని అందులో పేర్కొంది. ఎస్‌బీఐ తన నివేదికలో తెలంగాణను ఉదాహరణగా తీసుకుని ప్రస్తావించడం గమనార్హం.తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చవుతోందని ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణెళి కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఎస్‌బీఐ నివేదిక స్పష్టం చేసింది. జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొం టున్నట్టు వెల్లడించింది.

అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతు న్నట్టు పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న గణాంకాల మధ్య తేడాల గురించి ప్రస్తావించింది. ఇలాంటి తేడాలు గతంలోనూ ఉండేవని అభిప్రాయపడింది. కేంద్రం నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం పలు రాష్ట్రాల పన్ను ఆదాయంలో ఐదో వంతు దాకా ఉంటోందని.. దాంట్లో అధిక భాగం ఉచితాలకే ఖర్చవుతోందని ఎస్‌బీఐ గ్రూప్ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రాలకు కేంద్రం 'జీఎస్టీ పరిహారం' ఇస్తున్న సంగతి తెలిసిందే.

# కొత్తగా 12,591 కరోనా కేసులు నమోదు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 65,286 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక కరోనాతో బుధవారం ఒక్కరోజే 40 మంది మృతి చెందారు. అత్యధి కంగా కేరళలో 11 మంది మృతి చెందినట్లు ఆరోగ్యశాఖ వెల్లడిం చింది. దీంతో తాజా మరణాలతో కలిపి కోవిడ్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు కోవిడ్ మరణాల సంఖ్య 5,31,230కు చేరింది. ఇక పాజిటివిటీ రేటు 5.46 శాతంగా ఉంది. రికవరీ రేటు 98.67 శాతంగా ఉంది. ఇప్పటివరకు కరోనా నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,42,61,476కి చేరింది. మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. ఆరోగ్యశాఖ వెబ్‌సైట్ సమాచారం ప్రకారం కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా 220.66 కోట్ల డోసులను కేంద్రం పంపిణీ చేసింది. ఇదిలావుంటే కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కోవిడ్-19 పాజి టివ్ అని తేలింది. ఆయన నేడు న్యూఢిల్లీలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్స్ సమావేశంలో పాల్గొనాల్సి ఉండింది. కానీ కోవిడ్ పాజి టివ్ అని పరీక్షలో తేలాక ఆయన ఆ సమావేశానికి హాజరు కాబోడం లేదు. ప్రస్తుతం ఆయన హోమ్ క్వారంటైన్‌లో ఉన్నారు. ఆయనకు కోవిడ్ లక్షణాలు స్వల్పంగా ఉన్నాయి. డాక్టర్ల బృందం ఆయనను పరీక్షించి విశ్రాంతి తీసుకోవలసిందిగా సూచించారు. ఈ మధ్య కాలంలోనే కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎంసింధియాకు కూడా కోవిడ్-19 పాజి టివ్ అని తేలింది. ఆయన సోమవారం ఈ విషయాన్ని ట్వీట్ చేశారు.



# అప్రూవర్‌గా దస్తగిరి..!

**మొదటిపేజీ తరువాయి..**

చేయాలని నిందితుడు దస్తగిరికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మూడు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. వివేకా కేసులో దూకుడు పెంచిన సీబీఐ.. వైఎస్ భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేయడంతో పాటు ఎంపీ అవినాష్ రెడ్డిని విచారిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతపై దస్తగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ప్రాణాహానీ ఉందంటూ కడప ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు సెక్యూరిటీని పెంచాలని కోరారు.

దీంతో దస్తగిరికి పోలీసులు భద్రత పెంచారు. దస్తగిరికి రక్షణగా ఇప్పటికే ఉన్న కానిస్టేబుల్‌తో పాటు మరో ఐదుగురు పోలీసుల సిబ్బందితో రక్షణ కల్పించారు. ఆయన ఇంటి సమీపంలోనూ పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని దస్తగిరి మీడియాకు తెలియజేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య వెనుక ఉన్న ప్రముఖుల పేర్లు వెల్లడించి సంచలనం సృష్టించిన దస్తగిరి.. రెండుసార్లు వాంగ్మూలం ఇచ్చిన సంగతి తెలిసిందే. అక్టోబరులో ఏ-1 నిందితుడిగా ఎర్ర గంగిరెడ్డిని, ఏ-2గా సునీల్ యాదవ్, ఏ-3గా ఉమాశంకర్‌రెడ్డి, ఏ-4గా దస్తగిరిని పేర్కొంటూ పులివెందుల కోర్టులో సీబీఐ ప్రాథమిక చార్జిషీటు దాఖలు చేసింది. అనంతరం దస్తగిరి అప్రూవర్‌గా మారారు. ఆ తర్వాత కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి సన్నిహితుడు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసింది. అతన్ని ఐదో నిందితుడిగా చేర్చుతూ జనవరి 31, 2022న రెండో చార్జిషీటును పులివెందుల కోర్టుకు సమర్పించింది. ఆ క్రమంలోనే దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని వ్యతిరేకిస్తూ ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిని కోర్టు కొట్టివేస్తూ దస్తగిరి అప్రూవర్‌గా మారడం సరైందేనని నిర్ధారించింది. ఆ నేపథ్యంలో అప్పట్లో దస్తగిరి రెండోసారి వాంగ్మూలం ఇచ్చారు.

## వరంగల్ బస్టాండులో డ్రైవర్ నిర్లక్ష్యం

### బస్సు ఢీకొనడంతో విద్యార్థి మృతి

### బస్సు అద్దాలు ధ్వంసం చేసిన తోటి విద్యార్థులు

**వరంగల్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** వరంగల్ బస్టాండ్ లో డ్రైవర్ నిర్లక్ష్యం ఓ విద్యార్థి ప్రాణాన్ని బలితీసుకుంది. విద్యార్థిని బస్సు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన మిగతా స్టూడెంట్స్ బస్టాండులోనే ఉన్న నాలుగు బస్సుల అద్దాలను ధ్వంసం చేశారు. వీరితో పాటు ప్రయాణికులు కూడా ఆందోళనకు దిగారు. తన స్నేహితుడిని బస్సు ఎక్కించడానికి చింతా అనిల్ అనే విద్యార్థి వరంగల్ బస్ స్టాండ్ కు వెళ్లాడు. ఇదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ ఆర్టీసీ బస్సు.. అనిల్ ను ఢీ కొనడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఇది గమనించిన ప్రయాణికులు, విద్యార్థులు నాలుగు బస్సుల అద్దాలను కోపంతో ధ్వంసం చేశారు. విషయం తెలియగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అనిల్ మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించారు.

## వైఎస్ వివేకానంద హత్య కేసు

### రెండోరోజూ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్‌ల విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డి , ఉదయ్ కుమార్ ల రెండో రోజు సీబీఐ కస్టడీ విచారణ ముగిసింది. తిరిగి వారిని అధికారులు చంచల్ గూడ జైలుకు తరలించారు. నిందితులు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సీబీఐ అధికారులు గురువారం 6 గంటలపాటు విచారిం చారు. వివేకానందరెడ్డి హత్య కేసు అంశానికి సంబంధించి దారితీసిన ప్రధాన కారణాలపై సీబీఐ ఆరా తీసింది. ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. హత్యకు పన్నిన కుట్ర, సాక్ష్యాధారాలు చెరిపేయడంలో నిందితుల పాత్రపై విచారించారు. నిందితులను విడివిడిగా విచారించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ఆరు రోజుల సీబీఐ కస్టడీకి కోర్టు అనుమతించింది, దీంతో అధికారులు బుధవారం నుంచి విచారిస్తున్నారు. అయితే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే వారిని విచారించాలని, తిరిగి చంచల్ గూడ జైలుకు తరలిచాలని అధికారులకు న్యాయస్థానం ఆదేశించింది. అలాగే న్యాయవాదుల సమక్షంలోనే విచారించాలని కూడా సూచించింది. ఈ నెల 24వ తేదీ వరకు ఆ ఇద్దరినీ సీబీఐ అధికారులు విచారించనున్నారు.

## నగర శివారులో చిరుత సంచారం

**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** నగరశివారులో చిరుత సంచారం కలకలం సృష్టిస్తోంది. బౌరంపేట ఓఆర్ఆర్ ప్రాంతంలో చిరుత కదల కలు కనిపించాయి. సీసీ కెమెరాల్లో చిరుత సంచరిస్తున్న దృశ్యాలు రికార్డు కావడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. చిరుత సంచరిస్తున్న ఓఆర్ఆర్ పరిసరాలను జల్లెడపడుతున్నారు. గత రాత్రి దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌరంపేట, ఔటర్ రింగ్ రోడ్డు వద్ద శివారులో చిరుత సంచరిస్తోందని సీసీటీవీ కెమెరాల్లో దృశ్యాలు కనిపించాయంటూ ఆ వీడియోను అధికారులకు పంపారు. దీంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు చిరుత కోసం వేట కొనసాగించారు. అయితే అక్కడ కనిపించిన ఆనవాళ్లు చూస్తే అది చిరుత కాదని.. మిగతా క్లూస్ సేకరిస్తున్నారు. కాగా అక్కడ కుక్కల సంచారం ఎక్కుగా ఉందని, అడుగులు కూడా కొంత డిస్టర్బుగా ఉన్నాయని.. చిరుత సంచారం ఉందా? లేదా? అన్న అనుమానం అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆ పరిసరం అటవీప్రాంతం కావడంతో చిరుత నీటి కోసం వచ్చిందా? అన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## రేణుక నివాసంలో కాంగ్రెస్ నేతల భేటీ

### పొంగులేటిని రప్పించేందుకు చొరవ


### 21న నల్లగొండ సభను రద్దు చేసుకున్న నేతలు

**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** రాష్ట్రంలో అప్పుడే ఎలక్షన్ వాతావరణం కనిపిస్తోంది. రాబోయే ఎన్నికల్లో సత్తా చాటేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీ రేణుకా చౌదరి ఇంట్లో కాంగ్రెస్ నాయకులు సమావేశమయ్యారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు మాజీ ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షట్కర్, ఇతర నేతలు హాజరయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలపై నేతలు చర్చించారు. ఈ మధ్యే బీఆర్ఎస్ అధిష్టానం సస్పెండ్ వేటు వేసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపైనా కాంగ్రెస్ నాయకులు చర్చించారు. పొంగులేటి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేలా రేణుకాచౌదరి చొరవ చూపాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా నిరుద్యోగ దీక్షల సక్సెస్ పై కాంగ్రెస్ లీడర్లు ఫోకస్ పెట్టారు. తమకు చెప్పకుండా ఏప్రిల్ 21న నల్గొండలో నిరుద్యోగ దీక్ష పెట్టారంటూ జిల్లా నేతల ఫిర్యాదు చేశారు. దీంతో ఏప్రిల్ 21న నల్గొండలో జరగాల్సిన నిరుద్యోగ దీక్ష 28వ తేదీకి వాయిదా పడింది.

## ఆర్మీ వాహనంలో మంటలు

**(మొదటి పేజీ తరువాయి)**

చెలరేగడంతో అందరూ షాక్‌కు గుర య్యారు. జమ్ము-పూంచ్ హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆర్మీ ఆదేశించింది



సంఘటనా స్థలా నికి ఫైర్ బ్రిగేడ్ చేరుకుని మంటలను ఆర్పింది. భట్టా దురియన్ అటవీ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. సీనియర్ ఆర్మీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అయితే, వీరంతా 49 రాష్ట్రీయ రైఫిల్స్ 13 సెక్టార్ రోమియో ఫోర్స్ కి చెందిన వారిగా గుర్తించారు. పిడుగుపాటు కారణంగా అత్యధిక ఓల్టేజ్ విద్యుత్ ప్రవహించడంతో మంటలు చెలరేగినట్లుగా ప్రాథమిక అంచనాకు వచ్చారు ఆర్మీ అధికారులు. గాయపడిన జవాన్లను ఆస్పత్రికి తరలిం చారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం, ఈ ఆర్మీ వాహ నంలో ఆయుధాలతో పాటు, డీజిల్ కూడా ఉంది, దీని కారణంగా మంటలు మరింత చెలరేగాయి. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వర్షం కురుస్తున్నప్పటికీ ట్రక్కు మంటలను అదుపు చేయ లేకపోయింది. ఏదైనా విధ్వంసం జరిగిందా..? మరేదైనా కారణమా అని తెలియాల్సి ఉంది. ఆర్మీ అధికారులు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని విచారణ మొదలు పెట్టారు. ప్రమాద స్థలం నుంచి ఘటనకు సంబంధించిన వీడియో బయటకు వచ్చింది. లేక ఉగ్ర వాదుల చర్య ఏమైనా ఉందా అనే కోణంలో ఆర్మీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు

# డిఈ శివరాం బదిలీ కారణంగా ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** ఓ. శివరాం, డిఈ - టెక్నికల్, ఎస్ఈ ఆఫీస్ - విద్యుత్ ప్రగతి భవన్, జగిత్యాల లో పనిచేస్తూ, డిఈ - మంథని గా



ట్రాన్స్ఫర్ అయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, ఎస్ఈ సర్కిల్ ఆఫీస్ అధికారులు మరియు సిబ్బంది, ఇక్కడ పనిచేసిన సమయములో సంస్థ అభివృద్ధి కి, వినియోగదారులకు చేసిన సేవలను కొనియాడుతూ, ఘనముగా సన్మానించి వీడ్కోలు పలికారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** జగిత్యాల పట్టణము లో హనుమాన్ ఆలయం నుండి కండ్లపల్లి రోడ్డు వరకు 23 లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులను



స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా పనులు త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం 15వ వార్డు కి చెందిన బి అర్ ఎస్ నాయకులు కందేల గంగాధర్ తండ్రి చిన్న గంగయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ ఇంఛార్జి ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు కూతురు పద్మ,తోట మల్లీకార్జున్,కూతురు రాజేష్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,కూతురు శేకర్,వంశీ బాబు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా గాజుల నాగరాజు నియామకం.

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గత 20 సంవత్సరాలుగా సంఘంలో సేవలు అందించి బీసీల పట్ల అంకితభావంతో నిస్వార్థంతో పనిచేసిన గాజుల నాగరాజు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవి , ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా గాజుల నాగరాజు మాట్లాడుతూ.. పెద్దలందరికీ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత బాధ్యతగా బిసి ఉన్నత కి తెలియజేస్తున్నాను. ఉద్యమానికి పాటు పడతానని తెలియజేస్తున్నాను. నా నియామకానికి సహకరించిన మిత్రులు ఓరుగంటి భార్గవ్ రామ్,ఓరుగంటి పెద్దిరాజు, పోతంశెట్టి సతీష్ రాజ్, మానాల కిషన్,సిరిపురం మహేందర్, జనగామ రాజిరెడ్డి, బ్రాహ్మండబెరి నరేష్,భూమి రమణ, పెండెం చిన్న గంగాధర్, గంగ ప్రసాద్, బాలే వరుణ్, గంగం జలజ, ముఖేష్ కన్నా, అందరికీ ధన్యవాదాలు అని తెలియజేశారు.



# గొల్లపల్లిలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలంగాణ తెలుగదేశం పార్టీ రాష్ట్ర బి. సి. సెల్ కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు గారి 73వ జన్మదిన వేడుకలు నిర్వించారు. ఈ సందర్భంగా ఓరగంటి భార్గవ్ రామ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో



చంద్రబాబు నాయుడు ముఖ్యమత్రిగా ఉన్నపుడు హైదరాబాద్ నగరంలో శంషాబాద్ విమానాశ్రయం, హైటెక్ సిటీ, ఔటర్ రింగురోడ్డు, జీనోమ్ వాలి, ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో రోడ్లు, రక్షిత మంచినీటి పథకం, ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడంలో ప్రముఖపాత్ర చంద్రబాబు నాయుడు దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవ్ రామ్, ధర్మపురి నియోజకవర్గ నాయులు న్యాయవాది సంద్రు విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఓరగంటి పెద్దిరాజ్, నాయకులు సాన రాములు, కందుకూరి తిరుపతి, సాన జలపతి, సిరికొండ తిరుపతి, సాన స్వామి సందవేని రాజయ్య, ఓరగంటి భీమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై

# తీసుకోవాల్సిన చర్యలపై అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా ప్రధాన పంటలలో ఒకటైన మొక్కజొన్న పంట రైతుల చేతికి వచ్చిన తరుణంలో మొన్నటి వరకు బహిరంగ మార్కెట్ లో క్వింటాల్ 2200 పలికిన ధర నేడు వ్యాపారులు సిండికేట్ గా మారి 1500-1700 లకే కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర అయిన 1960కి తగ్గకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, మరో ప్రధాన పంట అయిన వరి ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించక మోగిపురుగు,మెడ విరుపు వంటి సమస్యలతో పంట దిగుబడి తగ్గిపోయిన పరిస్థితి,అదేవిధంగా ప్రస్తుతం అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు గతంలో తాలు,తప్ప,తేమ పేరుతో అధిక తూకం వేసి రైతులను నష్టపరిచిన అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం,అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుని ఎట్టి పరిస్థితుల్లో బస్తాకి 40.600కేజీ తూకం మించకుండా చూసి రైతులను నష్టపోకుండా చూడాలని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీలత కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 1960 కి తగ్గకుండా మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు,కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా చూడాలని పేర్కొనగా,బిజెపి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కేంద్రం మద్దతు ధర ప్రకటించిన పంటలకు సైతం రైతులు పోరాడే వరకు కొనుగోలుకు ముందుకు రాని పరిస్థితి ,గతంలో లాగా మొక్కజొన్న కొనుగోలు కై ఉద్యమాలు చేస్తే కానీ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రాదా అని ప్రశ్నించారు. పసుపుకు సైతం ఆంధ్రప్రదేశ్ లోలాగా



ధర ప్రకటించి మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీమ్ కింద కొనుగోలు చేయాలని,వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అధిక తూకం వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, కిసాన్ మోర్చ పరిశోధన విభాగం కన్వీనర్ వేముల కర్ణాకర్ రెడ్డి,మండల కిసాన్ మూర్చ అధ్యక్షుడు కర్నే నరసింహ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ముద్దం రాము,పార్టీ మండల ప్రదాన కార్యదర్శులు సిరికొండ రాజన్న, అప్పాల జలెందర్,కోరుట్ల కిసాన్ మూర్చ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,బిజెపి నాయకులు కొట్టల మోహన్ రెడ్డి, నరెడ్ల రవి,చింతల సతీష్ రెడ్డి ,కొలనారాయణ, సోమేశ్వర రెడ్డి, శ్రీకాంత్, విక్రమ్, వంశీ బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి తెలంగాణ వచ్చినప్పటినుండి దళితను మోసం చేస్తున్నాడు

- బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్.

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** బిజెపి దళిత మోర్చా జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్ లో జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, బిజెపి నియోజకవర్గం కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్, బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు ఎలగుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ వచ్చినప్పటి నుండి దళితను మోసం చేస్తున్నాడని దళిత ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, మంత్రివర్గం కూడా ప్రాధాన్య ఇవ్వలేదని, విద్య రంగ వ్యవస్థలో కూడా దళితులకు అన్యాయం చేస్తూ కాలర్ షిప్ లను ఫీజు నెంబర్స్ మెంట్లను ఇవ్వకుండా అడ్డుకట్ట వేస్తున్నాడని దళితులను విద్యకు దూరం చేస్తున్నాడని విమర్శించారు. ఈ దళిత బంధు పథకం ద్వారా ఏదైతే దళిత బంధు ద్వారా దళితులకు మసిబూసి మారేడు గాయ చేసినట్లు మోచేతి కి బెల్లం పెట్టినట్టు చేస్తున్నాడు ఈ విధానాలను అన్నింటిని కూడా జిల్లాస్థాయి నాయకులు కార్యకర్తలు గమనించి రాబోయే రోజులలో దళిత బంధుకాదు దళిత బంధు ఇచ్చే స్థాయికి స్ఫూర్తి గా అందరూ కూడా ఈ కార్యక్రమంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు రాబోయే రోజులలో తెలంగాణ గడ్డపై భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని




ఆశాభావం వ్యక్తం చేశారు రాబోయే బిజెపి అధికారం దిశగా దళిత మోర్చా కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యవర్గ సమావేశంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వివిధ మండల దళిత మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా దళిత మోర్చా పదాధికారులు పాల్గొన్నారు.

## అగ్ని మాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని మాపక సేవల శాఖ వారి అధ్వర్యంలో నేషనల్ ఫైర్ సర్వీస్ డే సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 తేది వరకు జరిగే అగ్ని మాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొనీ,అగ్ని ప్రమాదం లో వాడే వివిధ పరికరాలు,మోటార్ సైకిల్ ను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించడానికి అవకాశం ఎక్కువ అని,వాటిని నివారించడంలో అగ్ని మాపక శాక పాత్ర కీలకమైనది. అగ్ని ప్రమాదాల నివారణ విషయం లో ప్రజలకు అవగాహన తప్పనిసరి. 101 నంబర్ కి ఫోన్ చేయటం ద్వారా అగ్నిమాపక శాక త్వరిత గతిన చేరుకొని అగ్ని ప్రమాదాలని నివారించవచ్చు. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. అప్రమత్తత ద్వారానే అగ్నిప్రమాదాలు నివారించవచ్చు.. ప్రమాదాలు సంభవించినప్పుడు వేడి గాలి పొగ పైకి వెళ్తుందని,పొగలో చిక్కుకున్న వారు ముక్కును నేలకు పెట్టడం ద్వారా ఆక్సిజన్ దొరికి ప్రాణాలు కాపాడుకొచ్చిన,ప్రజలు కు అగ్ని ప్రమాదాల పై అవగాహన అవసరం అని అన్నారు. ఫైర్ సిబ్బంది ప్రాణాలు లెక్కచేయకుండా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షిస్తారనీ వారి సేవలను కొనియాడారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంఛార్జి ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,అగ్ని మాపక అధికారి కోమురయ్య, సిబ్బంది,కౌన్సిలర్ లు దాసరి లావణ్య ప్రవీణ్, బోడ్ల రాజు, ముస్కు నారాయణ రెడ్డి,అల్లే గంగసాగర్,తోట మల్లీకార్జున్, ,కో ఆప్షన్ శ్రీనివాస్,ఆర్టిఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,డిష్




జగన్,కొలగాని సత్యం,క్రిష్ణ రావు,అంజయ్య గౌడ్,యూత్ పట్టణ ప్రధాన కార్యదర్శి శరత్ రావు,కూతురు శేకర్,వంశీ బాబు,ఎల్ వెంకన్న,రవీందర్ రావు,భాస్కర్ రావు,నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్, తామ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజా మంటలు) :** జగిత్యాల పట్టణ దేవి శ్రీ గార్డెన్స్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ మరియు తామ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొనీ ఉపవాసం లో ఉన్న ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి,శుభాకాంక్షలు తెలిపిన సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రంజాన్ పండుగను పవిత్రంగా,ఉపవాస దీక్ష తో కొనసాగిస్తారని,తెరాస ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో మస్జీద్,శదీఖాన, అశు రఖాన,ఖబరస్తాన్ ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. మైనారిటీ లకు బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీ ఓవర్సీస్ విద్య కోసం 20 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నం అని ,మజీద్ లో పని చేసే ఇమామ్, మౌజన్ లకు పింఛన్ అందజేస్తున్నామని ,ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని పేదలకు ఉచితంగా బట్టలు,విందు ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్రం లో కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి... అన్ని మతాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంఛార్జి ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ క్యాధాసు నవీన్, టిఆర్ఎస్వి అధ్యక్షులు అరీఫ్,ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్ ,మైనార్టీనాయకులు, సదర్లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

## వృద్ధాశ్రమంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ

**జగిత్యాల రూరల్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** బి.ఆర్.ఎస్.వి. రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ 64 వ జన్మదినం సందర్భంగా జగిత్యాలలోని టి.ఆర్. నగర్ లో గల గాయత్రి విశ్వకర్మ అనాథ



ఆశ్రమంలో వృద్దుల సమక్షంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో గల వృద్దులకు మిఠాయిలు, పండ్లు ,శీతల పానీయాలు,బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు అన్నారు. ఇందులో భాగంగానే అనాథలు అయిన వృద్దులకు జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో 50 పడకల అనాథ ఆశ్రమం నిర్మిస్తున్నారు అని అన్నారు. మంత్రి సాధారణ సింగరేణి కార్మికునిగా తన జీవిత ప్రస్థానాన్ని ప్రారంభించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరు మన అందరికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు ఈర్ల రమణ, ముదం జానారెడ్డి, మతులపురం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దామెర ఆరె కుల సంఘ నూతన కమిటీ

**ఎల్కతుర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** దామెర గ్రామంలో ఆరె కుల సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఇరువాల



మల్లయ్య, ఉపాధ్యక్షులు అదర్ సంది శ్రీనివాస్, సుకినే చిరంజీవి, ప్రధాన కార్యదర్శి మాచనపల్లి రాజు, సహాయ కార్యదర్శులు మురాల శ్రీనివాస్, అదర్సంది రవీందర్, కోశాధికారి కరట్లపల్లి నగేష్, కరట్లపల్లి భూపతి, గౌరవ అధ్యక్షుడు మోరే బాపురావు మరియు సభ్యులు.

# అంగన్వాడి కేంద్రాల్లోనే ఆటపాటల విద్య

## జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ రాణి

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆట, పాటల ద్వారా విద్యను అందిస్తామని ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ రాణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని 3 వ వార్డు చిలుకవాడ అంగన్వాడి కేంద్రంలో పూర్వ



ప్రాథమిక విద్య వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్. రాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో అందించడం జరుగుతుందని వివరించారు. ఆట,పాటల విద్య ద్వారా పిల్లల్లో శారీరక, మానసిక, నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు అసెస్మెంట్ కార్డులు అందించారు. అదేవిధంగా 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలతో మంచి అలవాట్లు, ఆటలు, పాటలు కథలు, సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు వి. పవిత్ర, వి. జ్యోతి, పి. సౌజన్య ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# మాజీ సింగిల్స్ విండో చైర్మన్ ఆవేదన

## చేయని తప్పుకు నిందలు మోపుతున్న అధికార సింగల్ విండో కమిటీ

**ఎల్కతుర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని మాజీ సింగల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు చేయని తప్పుకు కూడా బధనాం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ తప్పు చేసినట్లయితే కోర్టు విధించే శిక్షను నేను చిరసావహిస్తానని ఆవేదన వ్యక్తం చేశారు. 7/8 కండోమెంట్ ప్రకారం



రైతులకు ట్రాక్టర్ కిరాయిలు ఇవ్వటం లేదని బచ్చు కిషన్ రావు 80 లక్షల నుంచి 90 లక్షల వరకు బాకీ ఉన్నాడని తెలిసినదే. ఎందుకు అతన్ని అడగట్లేదని, వాటర్ ప్లాంట్ ఎందుకు కట్టినట్టని, దీనివలన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటర్ ప్లాంట్ కు పెట్టిన డబ్బులు ఫెర్టిలైజర్ కంపెనీలు నాలుగు గ్రామాలలో పెట్టవచ్చునని అన్నారు. ఇప్పటివరకు ఉన్న ఫెర్టిలైజర్ కంపెనీలను ఎందుకు మూసివేశారు? తెలియజేయాలన్నారు. ఎదుటి వ్యక్తిని ద్వేషించే పద్ధతిని మానుకోవాలని నన్ను కావాలనే బదనం చేస్తున్నరు చైర్మన్. రాజకీయం శాశ్వతం కాదు 'మానవత్వమే శాశ్వతము' అని ఆయన కొనియాడారు. నాకు ఇప్పటి వరకు కోర్టు నుండి 51 లక్ష రూపాయలు అందరూ కలిసి ఫ్రాడ్ చేశారని కోర్టు ఉత్తరంలో పేర్కొన్నారు. కోటికి పై చిలుకు ఫ్రాడ్ నేను ఒక్కడినే చేశానని బదనాం చేయడం కరెక్ట్ కాదన్నారు.

# రైతాంగ సమస్యలు యథాతథం!

సాగుచట్టాలను రద్దు చేశాక నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యలపై చర్చించడం లేదు. చట్టసభల్లో చర్చించడం లేదు. బయటా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రం నేతలు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్... నీటి సరఫరా, రైతుబందు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. మిషన్ కాతీయ తదితర పథకాలతో చెరువుల్లో నీరు పెరిగి పంటల దిగుబడి పెరిగిందని ప్రభుత్వమే చెబుతోంది. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ము కోవడానికి నానా కష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బ తింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి.



పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానం గా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధికారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతున్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం, పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలి గించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ-నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం..దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. ఏటా పంట ఏదయినా జిల్లాల్లో పండించిన పంటలను కొనేలా కార్యాచరణ సాగాలి. ఇదంతా కూడా పక్కాగా ప్రణాళిక మేరకు సాగాలి. ఇందుకు వ్యవసాయా విధానాలను రూపొందించాలి. ఏటా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోళ్లు చేయడం ప్రభుత్వం బాధ్యతగా గుర్తించాలి.





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## ఉమ్మడి రహస్యం..

అమరావతి నగరంలో సోమయ్య అనే వ్యాపారి కిరాణా అంగడి నడుపుతూ జీవిస్తూ ఉండేవాడు. అతనికి రామయ్య, లక్ష్మయ్య అనే యిద్దరు కుమారులు చదువులు ముగిసిన తరువాత తండ్రి వ్యాపారానికి సహాయపడుతూ, ఒకరు అంగడిలోఉంటే మరొకరు సరుకులుకొనుగోలు నిమిత్తం పలుగ్రామాలు తిరుగుతూ ఉండేవారు. అలావ్యాపారాన్ని బాగా అభివృద్ధి చేసారు. కుమారులు వ్యాపార భాధ్యతలు స్వీకరించడంతో సోమయ్య తన కుమారులకు వ్యాపార రహస్యాలు భోధించసాగాడు ఏ



రహస్యమైన సగం విన్నరామయ్య మిగిలిన విషయం తమ్ముడు లక్ష్మయ్యకు చెప్పు అని వెళ్ళిపోతుండేవాడు.

లక్ష్మయ్యకూడా సగం విని మిగిలినది తన అన్న రామయ్యకు చెప్పమని వెళ్ళేవాడు. తనపిల్లలు వ్యాపార రహస్యాలు ఎవరూ పూర్తిగా వినకుండా సగం సగం విని వెళ్ళడం సోమయ్యకు బాధకలిగేది.

కొంత కాలం తరువాత పొరుగునే ఉన్న తాడికొండ గ్రామం లోని వెంకయ్య కుమార్తెలను తన కుమారులకు యిచ్చి వివాహం జరిపించాడు సోమయ్య. అలా మనవళ్ళు మనుమరాళ్ళతో సుఖంగా కాలం గడుపుతున్నడు సోమయ్య.

ఒకరోజు గడ్డం గీయడానికి వచ్చిన బుల్లెయ్య"సోమయ్యగారు మనఊరిలో కొందరితో కలసి నేను కాశివిశ్వేశ్వరుడిని దర్శించుకోవడానికి వెళుతున్నా. ఊరిలో పెద్ద వ్యాపారులు మీరు మీరు పెద్దమనసు చేసుకుని దైవ దర్శనానికి వెళ్ళే నాకు, ఏదైన తమకు తోచినంత సహాయంచేయాలి" అన్నాడు.

"అవును పెద్దలు ఏం చెప్పారోతెలుసా? మనుమ సంతానం కలిగిన వారు ప్రశాంత జీవితం తీరయాత్రలతో తమకు ఉన్నంతలో దానంచేయాలి అన్నారు,బుల్లెయ్య నేను నీతో కాశీకి వస్తున్నాను. నీదారి కర్చులు అన్ని నావే "అన్నాడు సోమయ్య.

మరుదినం తనకుమారులతో "నాయనలారా నేను దైవదర్శనార్థం కాశీ వెళుతున్నాను. కాని నామనసంతా మీపైనే ఉంది. మీఅన్నదమ్ములు నేను తెలిపే వ్యాపార రహస్యాలు ఎవరుపూర్తిగా వినలేదు. ముందు కాలంలో మీరు విడిపోతే వ్యాపార మెళుకువలు పూర్తిగా తెలియక నష్టపోతారు" అన్నాడు దిగులుగా. "అయ్య మేము వ్యాపార రహస్యాలు కావాలనే ఉమ్మడిరహస్యంగా తెలుసుకున్నం. ప్రతిరహస్యం ఉమ్మడిగా తెలిసి ఉండటం వలన జీవితాంతము మేము కలిసేఉండాలి. మేము వివాహం చేసుకుంది కూడా అక్కాచెల్లెళ్ళనే. అందువలన మాగురించి నువ్వు దిగులు పడనవసరంలేదు. సంతోషంగా ఊరివాళ్ళతో ప్రయాణించి ఆనందంగా దైవదర్శనం చేసుకునిరా"అన్నారు. రామ లక్ష్మణులు.తెలివితేటలలో తనను మించి ఐకమత్యమే మహబలము అని ఆచరణలో చూపించిన తన బిడ్డలను నిండుమనసుతో ఆశీర్వదించి, కాశికా బయలుదేరాడు సోమయ్య త్రుప్తిగా.

- డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.
చెన్నయ్, 98844 29899

## అసమాన మేధావి....శకుంతలా దేవి

### ఏప్రిల్ 21... శకుంతలా దేవి వర్థంతి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసిద్ధులు. శతాబ్దంలో ఆమెకు



ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి.

శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 -ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు.

బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించబడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్యలను పరిష్కరించడంలో నిపుణురాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు.

శకుంతలాదేవి 1960లో కోల్‌కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వరలోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది.1977 లో ది వరల్డ్ ఆఫ్ హోమోసెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. ఆమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వేషించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సముచితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు.

శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు.1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు.

1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు.

1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18, 947, 668, 177,995,426, 462, 773,730...సమాధానం ఇచ్చారు. ఆలా గిన్నీస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది.

ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వవిద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు.

గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజగణితం వంటివాటిని చెబుతారు. ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది.

దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవిశ్రాంతంగా కృషి గణిత శాస్త్రంలో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమ! (ఆధ్యాత్మిక చింతన)

భక్తితత్పరులు అయినవారు నవవిధ భక్తిమార్గాల ద్వారా దైవాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ భక్తి విధానాల్లో దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. అనంత శక్తులు తనలో దాగి ఉన్నా.. రామబంటుగా ఒదిగి ఉండటమే దాసాంజనేయుడికి ఇష్టం. ఆ పరమభక్తుడు పిల్లల దేవుడు, పెద్దల దేవుడు, అందరి దేవుడు. నమ్మిన దైవంపై పరిపూర్ణమైన అంకితభావం కలిగి ఉండాలి. నిరంతరం స్వామి సేవలో తరిస్తూ ఇది తప్ప మరేదీ తనకు అవసరం లేదని ఆంజనేయుడు ప్రార్థించేవాడు. భవబంధచ్ఛిదే తస్యై స్పృహయామి న ముక్తయే భవాన్ ప్రభురహం దాస ఇతి యత విలుప్యతే'ఓ ప్రభూ! ఈ భవబంధాల నుంచి నన్ను విముక్తుడిని చేయదలిచితే చేయి. మోక్షాన్ని ప్రసాదించాలనుకుంటే, ప్రసాదించు. కానీ, నేను మాత్రం ఇవేవీ కోరుకోను. మీపై నా దాస్య భావనను మరిపించేదేదీ నాకు అవసరం లేదు' అని వినయంగా వేడుకుంటాడు హనుమ.పురాణాలను అనుసరించి హనుమ చిరంజీవి. నిరంతరం రామనామాన్ని జపిస్తుంటాడు. అంతేకాదు, ఎక్కడైనా రామనామం వినిపిస్తే చాలు.. అక్కడికి వెళ్లిపోతాడు. ఆనందబాష్పాలు నిండిన కండ్లతో, చేతులు జోడించి అక్కడే ఉంటాడు. రామకథా గానం చేస్తున్న భక్తుల సేవా సంకల్పాన్ని పవనసుతుడు మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.సురోవసురో వాప్యథ వానరో నరఃసర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్‌భజేత రామం మనుజాకృతిం హరిం య ఉత్తరాన నయత్కోసలాన్దివమితి (భాగవతం)'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.

# ఓట్ల కోసం మైనారిటీల వెంట మోడీ!

వెంపలి చెట్టుకు (నేల మీద పాకే ఒక మొక్క) నిచ్చెన వేసి ఎక్కే రోజులు వస్తాయని పోతులూరి వీరబ్రహ్మం చెప్పారన్న ప్రచారం గురించి తెలిసిందే. అల్లుడికి బుద్ధి చెప్పిన మామ అదే తప్పు చేసినట్లు ఇంతకాలం మైనారిటీలను సంతుష్టీకరిస్తూ ఓటు బ్యాంకుగా మార్చుకున్నట్లు ఇతర పార్టీలను మీద ధ్వజమెత్తిన బిజెపి, ప్రత్యేకించి నరేంద్ర మోడీ ఇప్పు డు ఎంతవారలైనా అధికార దాసులే అని నిరూపించుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా నరేంద్ర మోడీ ప్రధానిగా ఉంటారని మోడీ అంతరంగం అమిత్ షా చెప్పారు. మోడీ వేస్తున్న పిల్లిమొగ్గల గురించి కేరళ సిఎం పినరయి విజయన్ ఎద్దేవా చేశారు. రక్తం రుచి మరిగిన పులి భిన్నమైన దానికి మొగ్గుచూపుతుందా అని ఒక సభలో అన్నారు.

ఇంతకీ ఇదంతా ఎందుకు అంటే ఏప్రిల్ 9వ తేదీన ఈస్టర్ పండగనాడు ప్రధాని నరేంద్ర మోడీ తన మద్దతుదారులైన యావత్ హిందూత్వ శక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ అధికారం తరువాతే అన్నీ అన్న సందేశమిస్తూ ఢిల్లీలోని సేక్రెడ్ హార్ట్ చర్చ్‌ను సందర్శించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. మామూలుగా అయితే ఎవరైనా ప్రార్థనా స్థలాలకు వెళ్లటాన్ని తప్పుపట్టనవసరం లేదు. అది వారి వ్యక్తిగత అంశం. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతవేత్త ఎంఎస్ గోల్వాల్కర్ తన "బంచ్ ఆఫ్ థాట్స్" (ఆలోచనల గుత్తి ) అనే పుస్తకంలో దేశ అంతర్గత శత్రువులలో క్రైస్తవులు ఒకరు అని సెలవిచ్చారు. నరేంద్ర మోడీ వంటి ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారకులు అవసరమైతే భగవద్గీతను పక్కన పెట్టి గోల్వాల్కర్ రచనను ప్రమాణంగా తీసుకొని పాటిస్తారన్నది తెలిసిందే. మరి ఇప్పుడు తమ గురువును పక్కన పెట్టి మోడీ చర్చికి వెళ్లి సామరస్యత గురించి సుభాషితం పలకటాన్ని చూసి దెయ్యాలు వేదాలను వల్లించినట్లుగా భావిస్తున్నారు.

గతంలో చేసిన దానికి ప్రాయశ్చిత్తంగా చర్చికి వెళ్లి ఉంటే మంచిదే, ఇది అదేనా? రక్తం రుచి మరిగిన పులి భిన్నమైన దానికి మొగ్గుచూపుతుందా, మరో దారిలో వెళుతుందా? అని పినరయి విజయన్ ప్రశ్నించారు. బిజెపి నేతలు కేరళలోని బిషప్పుల ఇళ్లను సందర్శిస్తున్నారు. కేరళ వెలుపల క్రైస్తవుల మీద వేట సాగిస్తున్నారు. ఇక్కడ వారు అలాంటి వైఖరి తీసుకోలేరు, సంఘపరివార్‌కు ఇక్కడ మైనారిటీల మీద ఏదైనా ప్రత్యేక ప్రేమ ఉందా? ఇక్కడ గనుక మతతత్వ వైఖరి తీసుకొని మత ఘర్షణలను సృష్టిస్తే ప్రభుత్వం కఠిన వైఖరి తీసుకుంటుంది, దీనిలో ఎలాంటి రాజీలేదు అని స్పష్టం చేశారు. సంఘపరివార్ అసలు రంగేమిటో జనం చూస్తున్నారు, క్రైస్తవ సమాజానికి తాము దగ్గర అవుతున్నట్లు చూపేందుకు నానాతంటాలు పడుతున్నారు. కేరళలో పాగా వేసేందుకు తమ పుస్తకంలోని అన్ని జిమ్మిక్కులను ప్రయోగిస్తున్నారు అన్నారు.

కేరళ టూరిజం మంత్రి మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ ఆస్ట్రేలియన్ మిషినరీ గ్రాహమ్ స్టెయిన్, అతని కుమారులు ఫిలిప్, తిమోతీలను సజీవ దహనం చేయటాన్ని సంఘపరివార్ ఇప్పటికీ సమర్థిస్తున్నది అన్నారు. భజరంగ్‌దళ్‌కు చెందిన దారాసింగ్‌కు కోర్టు శిక్ష విధించింది. అతను బిజెపిలో కూడా పని చేశాడు. కనీసం 89 మంది పాస్టర్ల మీద దాడులు, 68 చర్చిల విధ్వంసం, ప్రార్థనల మీద దాడులు జరిగినట్లు కూడా రియాజ్ చెప్పారు. ఇవన్నీ ఒక పథకం ప్రకారం బంచ్ ఆఫ్ థాట్స్ పుస్తకంలో చెప్పిన భావజాలం మేరకే జరిగాయన్నారు. గత రెండు సంవత్సరాల్లో క్రైస్తవుల మీద జరిగిన దాడులకు సంబంధించి వెయ్యికిపైగా కేసుల వివరాలను ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్ (యుసిఎఫ్) వెల్లడించింది. నరేంద్ర మోడీ చర్చ్‌సందర్శన తరువాత అలాంటి దాడులు ఆగిపోతాయనే ఆశ క్రైస్తవుల్లో కలిగిందని క్రైస్తవ వార్తా సంస్థ యుసిఎ పేర్కొన్నది.

హిందూ అనుకూల భారతీయ జనతా పార్టీ నేత 2014లో ప్రధాని అయిన తరువాత తొలిసారి చర్చిని సందర్శించినట్లు కూడా పేర్కొన్నది. ఇరవై ఐదు నిమిషాల పాటు నరేంద్ర మోడీ చర్చిలో గడిపారు. ఈస్టర్ ఆదివారం నాడు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలోని ఒక కాథలిక్ చర్చిని అసాధారణంగా సందర్శించారని క్రిస్టియన్ పోస్ట్ అనే పత్రిక పేర్కొన్నది. మైనారిటీ సామాజిక తరగతుల మీద దాడులకు పేరుమోసిన హిందూ జాతీయవాద పార్టీ



నేత క్రైస్తవ ఓటర్లకు దగ్గరయ్యేందుకు చూశారని అన్నది. ఢిల్లీ మైనారిటీ కమిషన్ మాజీ సభ్యుడు ఎసి మైఖేల్ మోడీ సందర్శన సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. క్రైస్తవుల మీద హింసాత్మక దాడులు 2014లో వంద ఉంటే 2022 నాటికి ఆరు వందలకు పెరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది తొలి వంద రోజుల్లోనే 200 ఉదంతాలు జరిగినట్లు వెల్లడించారు. దేశమంతటా క్రైస్తవుల మీద జరుగుతున్న దాడుల వివరాలను సమర్పించాలని 2022 సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి సుప్రీం కోర్టు పదే పదే అడిగినా ఇప్పటి వరకు మూడు సార్లు గడువును పెంచాలని కేంద్ర ప్రభుత్వం కోరిందని, బలవంతంగా మత మార్పిడులు చేస్తున్నారనే సాకుతో దాడులు జరుపుతున్నారని, బలవంతపు మత మార్పిడులకు తగిన ఆధారాలు దొరక్కపోవటమే దీనికి కారణమని అన్నారు. క్రైస్తవుల మీద దాడులు, వేధింపుల్లో భారత్ ప్రపంచంలోని అరవై దేశాల్లో పదవస్థానంలో ఉందని అమెరికాకు చెందిన ఓపెన్ డోర్స్ అనే సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. హిందూ ఉగ్రవాదులు దేశంలో క్రైస్తవులు,ఇతర మైనారిటీలను లేకుండా చేసి దేశాన్ని ప్రక్షాళన చేయాలని చూస్తున్నారని కూడా చెప్పింది. సంఘ పరివార్‌కు చెందిన వివిధ సంస్థలకు చెందిన వారు విద్వేష ప్రసంగాలు, ప్రకటనలు చేయటంలో పేరు మోశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి ఎంఎల్ఏ రామేశ్వర శర్మ ఛాదర్ ముక్త్ ఫాదర్ ముక్త్ (ముస్లిం, క్రైస్తవ పూజారులు) భారత్ కావాలని బహిరంగంగా చెప్పారు. దేశంలో చత్తీస్‌గఢ్ క్రైస్తవ విద్వేష ప్రయోగశాలగా మారిం ది. హిందువులు గొడ్డళ్లు ధరించి మత మార్పిడులకు పాల్పడుతున్న క్రైస్తవులకు బుద్ధి చెప్పాలని ఆ రాష్ట్రానికి చెందిన పరమాత్మానంద మహరాజ్ పిలుపునిచ్చారు. ఆ సభలో బిజెపి నేతలు కూడా ఉన్నారు. ఇలాంటి వారిని అదుపు చేయకుండా తాము మారినట్లు మైనారిటీలను నమ్మించేందుకు, సంతుష్టీకరించేందుకు బిజెపి నానాపాట్లు పడుతున్నది. కేరళ, క్రైస్తవులు ఉన్న ఇతర ప్రాంతాల్లో బీఫ్‌కు అనుకూలంగా మాట్లాడటమే కాదు, నాణ్యమైన మాంసాన్ని అందిస్తామ ని కూడా వాగ్దానం చేసిన పెద్దలు ఉన్నారు. కేరళలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సిఎం ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోనిని బిజెపి ఆకర్షిం చింది. కేరళ రాజకీయాల్లో ప్రస్తుతం ఎకె ఆంటోనీ ప్రభావమే పెద్దగా లేదు, అలాంటిది కొడుకు బిజెపిలో చేరి ఆ పార్టీని ఉద్ధరిస్తారన్నది ఆ పార్టీ పేరాశ తప్ప మరొకటి కాదు. తనకు 82 సంవత్సరాలని జీవితాంతం కాంగ్రెస్‌లోనే ఉంటానని ఆంటోని చెప్పారు. తన కుమారుడు బిజెపిలో చేరటం బాధాకరమన్నారు. రబ్బరు మద్దతు ధరలను పెంచితే కేరళ క్రైస్తవులు మొత్తం బిజెపికి మద్దతుదార్లుగా మారతారని ఒక మతాధికారి గతంలో ప్రకటించా రు. కానీ కేంద్రం వైపు నుంచి అలాంటి సూచనలేమీ లేవు. నరేంద్ర మోడీ చర్చి సందర్శన ఆట తీరునే మార్చి వేస్తుందని కేరళ బిజెపి నేతలు సంబరపడిపోతున్నారు. తిరువనంతపురంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో జరిపిన సమీక్షలో ఒకప్పుడు కేరళ కాంగ్రెస్ పక్షాలు పొందిన ప్రజామద్దతు ఇంకే మాత్రం వాటికి ఉండదని భావించినట్లు వార్తలు.

పినరయి విజయన్ ముస్లిం సామాజిక తరగతుల్లోకి చొచ్చుకుపోయినట్లుగా తాము క్రైస్తవుల్లో చోటు సంపాదించినట్లు ఇంటింటికి తిరిగినపుడు వెల్లడైందని, చర్చి పెద్దలు కూడా సానుకూల సంకేతాలను పంపినట్లు వారు భావిస్తున్నట్లు ఒక పత్రిక రాసింది. తిరువనంతపురం, త్రిసూర్ జిల్లాల్లో క్రైస్తవులు గణనీయంగా ఉన్నారని ఈ రెండు లోక్‌సభ నియోజక వర్గాలు తమకు అనుకూలంగా ఉన్నట్లు, క్రైస్తవులు ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లకు వ్యతిరేకంగా ఉన్నట్లు, వచ్చే రోజుల్లో కాంగ్రెస్‌కు భవిష్యత్ లేదని బిజెపి నేతలు అంచనా వేసుకుంటున్నారు. చర్చ్‌ల మీద దాడులు జరుపుతున్నది కొందరు వ్యక్తులని, వారికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపితో సంబంధం లేదని అనేక మంది గుర్తిస్తున్నారని, ఉగ్రవాద హిందూత్వ గ్రూపులకు చెందిన వారిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు బిజెపి నేతలు చెప్పుకున్నారు.

తమను కేవలం మైనారిటీ మోర్చాల్లో కాకుండా బిజెపి, ఇతర ప్రధాన సంస్థల్లో భాగస్వాములుగా చేయాలని క్రైస్తవులు కోరినట్లు, తిరువనంతపురంలో ఒక లక్ష ఈస్టర్ శుభాకాంక్షల కార్డులను ముద్రించగా డిమాండ్ పెరగటంతో మరో 50 వేలు అదనంగా ముద్రించాల్సి వచ్చిందని బిజెపి నేతలు సమావేశంలో చెప్పుకున్నారు. క్రైస్తవులతో పాటు పసమండా ముస్లింలను కూడా ఆకర్షించేందుకు బిజెపి పూనుకుంది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటులో కూడా ముస్లింలను నిలపని బిజెపి ఉత్తరప్రదేశ్‌లో నలుగురు ప్రముఖులను శాసన మండలికి నామినేట్ చేసింది. హిందూత్వ పేరుతో జనాన్ని సమీకరించాలని చూసిన బిజెపి కొంతమేరకు సఫలీకృతమై కేంద్రంలో అధికారానికి వచ్చింది. ఇదే సమయంలో అటు సూర్యుడు ఇటు పొడిచినా మొత్తం హిందువులందరూ బిజెపి వెనుక సమీకృతులు కారని తేలిపోయింది. మరోవైపు తొమ్మిదేండ్ల బిజెపి పాలన వైఫల్యాలమయంగా మారింది. ఈ నేపథ్యంలో అధికారాన్ని నిలుపుకొనేందుకు మైనారిటీల సంతుష్టీకరణ తప్ప మరొక మార్గంలేదని భావించి లేదా ప్రపంచంలో హిందూమతో న్మాద శక్తిగా కనిపించకుండా మేక తోలు కప్పుకొనేందుకు గానీ బిజెపి కొత్త ఎత్తులు వేస్తోంది, కొత్త రాగాలు పలుకుతోంది.

# కల్వర్టును ఢీకొన్న కారు

## ప్రమాదంలో తండ్రీకొడుకుల దుర్మరణం

**నల్లగొండ,ఏప్రిల్20(ప్రజా మంటలు):** నల్లగొండ జిల్లా నకిరేకల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకులు ఇద్దరూ దుర్మ రణం చెందారు. వరంగల్ వైపు నుంచి హైదరాబాద్ వస్తున్న కారు.. నకిరేకల్ శివారులో జాతీయ రహదారిపై అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకులు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాదీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నెల్లబండ గ్రామం హైవే పక్కన కల్వర్టను కారు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన తండ్రీ కొడుకులు మల్లేష్(59) ,అవినాష్(34) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జు కావడంతో కారులో ప్రయాణిస్తున్న వారు మరణించారు. మృత దేహాలను కిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విసి అక్రమాలపై కమిటీ

## నిధుల దుర్వినియోగంపై విచారణ

**నిజామాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ గుప్తా తీరుపై యూనివర్సిటీ పాలక మండలిఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించింది. రవీందర్ గుప్తా వీసీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జరిగిన నిధుల దుర్వినియోగం, అక్రమ నియామకాలు, ప్రమోషన్ల వ్యవహారంపై విచారిం చేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. అలాగే, నిధుల దుర్వినియోగంపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని నిర్ణయిం చింది. హైదరాబాద్ మాసబ్ట్యాంక్‌లోని రూసా భవనంలో బుధవారం జరిగిన టీయూ పాలకవర్గ సమావేశం వాడివేడిగా జరిగింది. ఉన్నతవిద్యా శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాలక మండలి సభ్యులు గంగాధర్‌గౌడ్, వసుంధర, శాస్త్రి, వీసీ ప్రొఫెసర్ రవీందర్ గుప్తా, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ విద్యావర్ధిని, వర్సిటీ ప్రిన్సిపల్ ఆరతి, ప్రొఫెసర్లు రవీందర్‌రెడ్డి, నసీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీలో దోషులకు అండ

## ట్విటర్‌లో విమర్శలు గుప్పించిన ప్రవీణ్



**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ మీద సీఎం కేసీఆర్ వేసిన సిట్ నిజంగానే కూలబడిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. ఇప్పటి వరకు 18 మంది నిందితులను అరెస్టు చేసి వాళ్లను పువ్వుల్లో పెట్టి కాపాడుకుంటున్నరని ఆయన ఆరోపించారు. వీరిపై పిడి యాక్ట్ ఎందుకు నమోదు చేయలేదని అన్నారు. వీళ్లను వేరే పేపర్ల కొనుగోలు మీద, వేరు వేరు ప్రదేశాల్లో, సమయాల్లో అరెస్టు చేసినపుడు వీళ్ల మీద ఇంకా కొత్త కేసులు పెట్టాలి కదా? అని ప్రశ్నించారు. వీళ్లలో ముఖ్యుల మీద పీడీ యాక్ట్ ఇంకా ఎందుకు పెట్టడం లేదని ప్రవీణ్ కుమార్ నిల దీశారు. ప్రజలకు నిజాలను ప్రెస్ మీట్ పెట్టి ఎప్పుడు చెబుతారన్న ఆయన.. సీఎం ఎందుకు ముఖం చాటేస్తున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# మానకొండూరులో అర్ధరాత్రి కాల్పుల కలకలం

## వ్యక్తిని మర్డర్ చేసేందుకు దుండుగల యత్నం

## తప్పించుకున్న అరుణ్ ..ఇద్దరు దుండగుల పట్టివేత

**కరీంనగర్,ఏప్రిల్ 20 (ప్రజా మంటలు):** కరీంనగర్ జిల్లామానకొండూరులో అర్ధరాత్రి కాల్పుల కలకలం రేపాయి. ఓ క్రిమినల్‌పై దాడి చేసేందుకు మరో క్రిమినల్ మూఠా రంగంలోకి దిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగేసరికి నిందితుల్లో కొందరు పరారయ్యారు. ఈ సంఘటన



స్థానికులను భయాం దోళనకు గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే.. రౌడీ షీటర్ అరుణ్ అనే అతనిపై హత్య చేసేం దుకు గుర్తు తెలియని ఆరుగురు దుండగులు యత్నించారు. అతనిని గన్‌తో కాల్చే ప్రయత్నం చేయగా అరుణ్ వారినుంచి తప్పించుకున్నాడు. అయినప్పటికీ అతన్ని నిందుతులు వదిలిపెట్టలేదు. అరుణ్ తలదాచుకున్న ఇంట్లోకి వెళ్లి గొడవకు ఎలాంటి సంబంధం లేని వారి ఇంట్లో సామాగ్రిని ధ్వంసం చేశారు. అరుణ్ పై దాడి చేసిన వారిలో ఇద్దరిని పట్టుకొని స్థానికులు పోలీసులకు అప్పగించారు. అతన్ని చంపేందుకు వచ్చిన దుండగల్లో ఒకరు తుపాకీతో బెదిరించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఆరుణ్ కూతురు వైష్ణవికి గాయాలు అయ్యాయి. గతంలో ఆరుణ్ పై కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటు నమోదు అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న మానకొండూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లుగా తెలిపారు.

# ఖలిస్తానీ నేత అమృత్‌పాల్ సింగ్ భార్య అరెస్ట్

## లండన్ వెళుతుండగా విమనాశ్రయంలో పట్టివేత

**అమృత్‌సర్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** పరారీలో ఉన్న ఖలిస్తానీ నేత అమృత్‌పాల్ సింగ్ భార్యను పంజాబ్ పోలీసులు అమృత్‌సర్ విమానాశ్రయంలో అడ్డుకున్నారు. కిరణ్‌దీప్ కౌర్ బ్రిటన్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లు గురువారం వర్గాలు తెలిపాయి. మార్చి 8 నుండి పరారీలో ఉన్న 'వారిస్ పంజాబ్ దా' అధిపతి అమృత్‌పాల్‌పై , అతని దుస్తులపై పంజాబ్ పోలీసులు అణిచివేత ప్రారంభించినప్పుడు అతనిపై భారీ వేట సాగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. లండన్‌కు విమానం ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా అమృత్‌సర్ లోని శ్రీ గురు రామ్‌దాస్



అంతర్జాతీయ విమానాశ్రయంలో కిరణ్ దీప్ కౌర్‌ను అడ్డుకున్నారని పంజాబ్ పోలీసు వర్గాలు తెలిపాయి. ఆమెను ఇమ్మిగ్రేషన్ విభాగం విచారిస్తోంది. మార్చి 18 నుండి అమృత పాల్ సింగ్ పరారీలో ఉన్నాడు. జలంధర్ జిల్లాలో తన కాన్వాయ్‌ను అడ్డగించిన తర్వాత అమృతపాల్ పోలీసులకు స్లిప్ ఇచ్చాడు. అప్పటి నుండి, ఖలిస్తానీ నాయకుడు అరెస్టు నుండి తప్పించు కోవడానికి తన రహస్య స్థావరాలు, వాహనం, రూపాలను అనేకసార్లు మార్చాడు. అతని సన్నిహితుడు పపల్‌ప్రీత్ సింగ్‌ను కూడా అరెస్ట్ చేశారు. కానీ ఆయన మాత్రం పట్టుబడటం లేదు. సీనియర్ పోలీసు అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ, కిరణ్‌దీప్ కౌర్‌పై లుక్ ఔట్ సర్క్యులర్‌ను జారీ చేసినట్లు తెలిపారు.

ఎయిరిండియా ఏఐ 169 విమానంలో గురువారం ఆమె లండన్ వెళ్లేందుకు ప్రయత్నించారని, విమానాశ్రయంలో ఆమెను నిలిపేశామని చెప్పారు. ఆమెను విమానాశ్రయం లోనే ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు.

# సాధించిన హక్కులను పొందాలన్నా ఉద్యమాలు అవసరం

(నిన్నటి సంచిక తరువాయి)

పారిశ్రామిక వ్యవస్థ, ఆధునిక పరిపాలనా వ్యవస్థ, ఆధునిక విద్య, ఆవశ్యకతను అనివార్యం చేయడంతో వెనుకబాటు తనానికి నెట్టివేయబడిన పరిణామాలతో పాటు కులవ్యవస్థ విధించిన పరిమితులు, వివక్ష సామాజిక వెనుకబాటుతనం, విద్యా విషయంగా వెనుకబాటు తనం అనేవి అవిభాజ్యాలు. ఈ చరిత్రను అధ్యయనం చేయకపోతే ఎవరో తీసిన గోతిలో పడక తప్పదు.

**8. తులనాత్మకత నిర్వచనం:**

రాజ్యాంగంలో సోషల్లీ ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వర్డు క్లాసెస్ (ఎస్ ఈ బీ సీ) (సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు)



అని ఓ బీ సీ అని సమార్థకాలుగా వాడారు. సామాజికంగా విద్యాపరంగా వీరు వెనక బడిన వారైతే మరి చరిత్ర పొడవునా శతాబ్దాలుగా సంపదలను ఎవరు సృష్టించారు? అంటరానివారు సమాంతర సమాజంగా కొనసాగుతుంటే సమాజంలో అంతర్భాగమైన శూద్రులు అని పిలువ బడినవారి నైపుణ్యాలు సాంకేతికత, విద్య, కళలు, శాస్త్రాలు విద్య కాదని నిరాకరించడం ద్వారానే ఓబీసీ అనే నిర్వచనం, వర్గీకరణ జరిగింది. ఈ పద సృష్టిలోనే అణచివేత, కించపరచడం ఉంది అని భావిస్తున్నారు.

9. సాధించిన హక్కులను పొందాలన్నా ఉద్యమాలు అవసరం

రాజ్యాంగంలో పొందుపర్చుకోవడం ఒక ఎత్తు. వాటిని ఆచరణలోకి తెచ్చుకోవడం మరో ఎత్తు. అందుకు ప్రజలు, సామాజిక వర్గాలు ఉద్యమాలు చేయాల్సి ఉంటుంది. వ్యతిరేక శక్తులతో సంఘర్షించాల్సి ఉంటుంది. ఏ సంఘర్షణ లేకుండా, ఏ మార్పు జరగదు. సంఘర్షణ సైద్ధాంతికంగా చేయాలి. సంఖ్యాబలంతో ఉదాత్తమైన నినాదాలు ఇవ్వాలి. తాత్విక పునాది ఏర్పర్చాలి. భారత రాజ్యాంగం 17వ ఆర్టికల్ ద్వారా అంటరానితనం నిషేధించబడింది. అయినా నేటికి ఆచరిస్తూనే ఉన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆయా సామాజిక వర్గాలతో, అమానవీయ సంస్కృతితో దానికి మద్దతు ఇస్తున్న మనుస్మృతికి వ్యతిరేకంగా, వర్ణ కుల, ఆధిపత్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సి ఉంటుంది.

అలాగే బాల కార్మిక వ్యవస్థ నిషేధించబడింది. స్త్రీల వివక్ష నిషేధించబడింది. కుల వివక్ష నిషేధించబడింది. అయినప్పటికీ సమాజంలో కొనసాగుతున్నాయి. అంటరానితనం పాటించడం నేరం అని 1950లో రాజ్యాంగంలో చేర్చుకున్నప్పటికీ, అది ఆచరణలోకి రావడానికి అనేక ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. అలా అనేక ఉద్యమాల అనంతరం1989లో అంటరానితనం నేరమని, అందుకు శిక్షలు ఉంటాయని, అత్యాచార నిరోధక చట్టంతో నాన్ బెయిలబుల్ శిక్షార్హమైన నేరంగా ఉనికిలోకి వచ్చింది. ఇలా రాజ్యాంగంలో ఒక అంగీకారానికి వచ్చి ఆర్టికల్స్‌లో చేర్చిన తర్వాత వాటిని ఆచరణలోకి తెచ్చుకోవాడానికి ప్రతి అంశంపై ఉద్యమాలు చేయాల్సి ఉంటుంది. పౌరహక్కుల ఉద్యమాలు, మానవ హక్కుల ఉద్యమాలు, మహిళా హక్కుల ఉద్యమాలు, బాలల హక్కుల ఉద్యమాలు, కార్మికుల ఉద్యమాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు మొదలైనవి రాజ్యాంగంలో పొందుపర్చుకున్న హక్కులు, రక్షణలు ఆర్టికల్స్ పరిధిలో చేసే అవకాశం కలిగింది. అలా అంబేద్కర్ ఎన్నో కార్మిక చట్టాలు, మహిళా చట్టాలు, మానవ హక్కుల చట్టాలు రూపొందించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కమిషన్‌లు, మహిళా కమిషన్‌లు జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో ఏర్పాటు చేసుకోవడానికి రాజ్యాంగంలోని 338, 339, 340 తదితర ఆర్టికల్స్ చేర్చబడ్డాయి. వాటి నివేదికలు అనుసరించి ప్రభుత్వాలు చట్టాలు చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఓబీసీలు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఎస్సీలను కలుపుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ఓబీసీలకు ఆ ప్రక్రియలో మహాత్మా జ్యోతిబా ఫూలే, సాహు మహరాజ్, డా॥ బి.ఆర్. అంబేద్కర్ గార్ల కృషి ఎంతో స్ఫూర్తినిస్తుంది.

52 శాతం జనాభా ఉన్న ఓబీసీలకు చట్టసభల్లో 50 శాతం ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు లేకపోవడం, సైమన్ కమిషన్ మొదలుకొని, 1935 రాజ్యాంగం, 1947 రాజ్యాంగం, వాటిగురించి చర్చించకపోవడం, చేర్చకపోవడం, విచారకరం. ఓబీసీలకు, మహిళలకు చట్టసభల్లో దామాషా మేరకు ప్రాతినిధ్యం, రక్షణ, రిజర్వేషన్లు లేకపోవడం నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు. వీరు పాలితులుగా నేటికీ కొనసాగడం అగ్రవర్ణాల, అగ్రకులాల ఆధిపత్యాన్ని, బీసీల, మహిళల బలహీనతలను తెలియజేస్తుంది. బడికి పోను అని పిల్లలు ఏడిస్తే ఒప్పించి, మెప్పించి బడికి పంపడం బాధ్యత. మేము బానిసత్వంలోనే ఉంటామని, కులవృత్తుల్లో, కులబానిసత్వంలోనే ఉంటామని బీసీ, ఎస్సీ, ఎస్టీలు భావిస్తే వారిని ఒప్పించి, మెప్పించి ఆధునిక సమాన హక్కులు అందించి ప్రోత్సహించడం ఎదిగినవారి బాధ్యత. అందరికీ సమాన హక్కులు భారత రాజ్యాంగం ఇలానే కల్పించింది. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వస్తున్న ఆధిపత్య కులాలు, సామాజిక వర్గాలవారు ఇలాగే ఓబీసీలకు, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండింది. ఆ పని చేయలేదు.

మారాల్సింది నువ్వయినపుడు అవతలి వారిని మారాలని మార్చాలని ప్రయత్నిస్తే ఫలమేమి? మారాల్సింది అవతలివారైనపుడు నిన్ను నీవు ఎన్నిసార్లు తిట్టుకున్నా, మార్చుకున్నా ఉపయోగమేమి? మారాల్సింది సమాజమైనపుడు నిన్ను నీవు ఎంత మార్చుకున్నా ఒరిగేది ఏమిటి? జరిగేది ఏమిటి? మారాల్సింది ప్రభుత్వ విధానాలు, రాజకీయాలు అయినపుడు మనం మనం నువ్వంటే నువ్వు అని తన్నుకోవడం, తిట్టుకోవడంతో వచ్చేదేమిటి? సమాజంలో వచ్చే మార్పేమిటి? నువ్వు సమాజం కోసం పని చేయకుండా సమాజం మారాలని కోరితే నీవల్ల సమాజానికి ఒరిగేదేమిటి? నువ్వు మారాలి. అవతలి వారిని మార్చాలి. నలుగురు కలిసి సమాజాన్ని మార్చాలి. సంఘటిత శక్తిగా ఎదగాలి. సంఘ సంస్కరణ జరగాలి. వ్యక్తిగతంగా కాకుండా సమాజం గురించి ఆలోచించాలి. అసమానతలు వివక్షలు ఆధిపత్యాలు తొలగించే కృషి చేయాలి.

కదిలిస్తే సమాజం కదులుతుంది. కరిగిస్తే హృదయం కరిగిపోతుంది. అతికిస్తే పగిలిన ఎముకలు అతుక్కుంటాయి. కరిగిస్తే చెదిరిన విరిగిన హృదయాలు మునుపటి కన్నా బలంగా పెనవేసుకుంటాయి.ఒప్పిస్తే బలమైన శతృవులైనా మిత్రులవుతారు.అంగుళి మాలుడిలా... సౌలు పౌలు గా మారినట్టు గా! ఓపికతో వివరిస్తే ఆస్తికులంతా హేతువాదులవుతారు. బుద్ధుడు కదిలించాడు. సమాజం కదిలింది. భక్త కబీర్, రవిదాస్ కదిలించారు. సమాజం కదలబారింది. జ్యోతిరావు ఫూలే సమాజాన్ని కదిలించాడు సమాజం కదిలింది. సావిత్రి బాయి ఫూలే కదిలింది సమాజం కదలబారింది. అంబేద్కర్ సమాజాన్ని కదిలించాడు. సమాజం తోపాటు రాజ్యమే కదిలింది. అంబేద్కర్ రాజ్యాంగమై నిలిచాడు.

ఇప్పటికీ ఆధునిక ఉన్నత విద్య ముప్పై శాతం ప్రజలకే అందుతున్నది. ఆధునిక విద్య అందుకోకుండా, ఆధునిక అభివృద్ధి సాధ్యం కాదు. అంబేద్కర్ లక్ష్యం పరిపూర్తి కాదు. కులవృత్తుల నుండి బయటపడి ఆధునిక అభివృద్ధిలో భాగస్వామి కావడానికి ఆధునిక విద్య అనివార్యం. అందువల్ల కేజి టు పీజి ఉచిత రెసిడెన్షియల్ విద్య దేశవ్యాప్తంగా అందరికీ 16 యేళ్ళ పాటు ఉన్నత ప్రమాణాలతో అందించి నూరు శాతం విద్యావంతులయ్యే విధంగా కృషి చేసినప్పుడే అంబేద్కర్ లక్ష్యం నెరవేరుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఇందుకు భారతదేశంలో అందరికన్నా ముందుగా ఒక ముందడుగు వేసింది. రాష్ట్రం ఏర్పడక ముందు 30 రెసిడెన్షియల్ స్కూళ్ళు ఉంటే ఇప్పుడది 950కి పైగా అయ్యాయి. రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలలో ఐదు లక్షలమంది బాలబాలికలు ప్రామాణిక ఉన్నత విద్య అందుకోగలుగుతున్నారు. అలాగే అంబేద్కర్ స్ఫూర్తితో కొత్త సచివాలయానికి అంబేద్కర్ సచివాలయం అని పేరు పెట్టడం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం, అంబేద్కర్ స్ఫూర్తిని, ఉత్తేజాన్ని విశ్వవ్యాప్తం చేస్తుంది.

ఇప్పటికైనా చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఉద్యమించి సాధించుకోవాలి. రాజకీయ రంగంలో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం కొనసాగుతున్నది. ఈ తాత్వికత అన్ని రంగాల్లోకి విస్తరించాలి. ఉద్యోగ రంగంలో, న్యాయవ్యవస్థలో, సైనిక వ్యవస్థలో, పారిశ్రామిక వ్యవస్థలో, ఆర్థిక రంగంలో అన్ని రంగాల్లో ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా ఐఏఎస్ మొదలుకొని కింది దాకా, సుప్రీంకోర్టు జడ్జి మొదలుకొని కిందిస్థాయి జడ్జి దాకా, సర్వ సైన్యాధ్యక్షుడు మొదలుకొని కిందిస్థాయి సైనికుడు దాకా ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం ప్రవేశపెట్టి అమలు జరిపినప్పుడే రాజకీయ ప్రజాస్వామ్యం, సామాజిక రంగంలో, ఆర్థిక రంగంలో, సాంస్కృతిక రంగంలో అమలులోకి తెచ్చినట్టు అవుతుంది. ఉదాహరణకు ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి యేటా నియమించబడుతున్న వెయ్యిమంది ఐఏఎస్ రిక్రూట్‌మెంట్‌లో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు ఐఏఎస్‌లు ఎంపిక అవుతారు. అలాగే అన్ని రంగాలు. వీటిల్లో సామాజిక వర్గాల, జనాభా రిజర్వేషన్లు ప్రాతినిధ్యం కూడా అమలు జరపాలి. అప్పుడే రాజకీయ రంగంలో వచ్చిన ప్రజాస్వామ్యం మిగతా అన్ని రంగాల్లోకి సాధికారికంగా అమలు జరిపినట్టు అవుతుంది. అంబేద్కర్ కోరుకునేది కూడా ఇతర రంగాల్లో దీన్ని సాధించడం జరగాలని భారత రాజ్యాంగం పై ప్రసంగిస్తూ నొక్కిచెప్పారు. అందువల్ల వాటిని సాకారం చేయడం కోసం, అమలులోకి తెచ్చుకోవడం కోసం ఉద్యమించడం అవసరం. అదే అంబేద్కర్ అంతిమ లక్ష్యం.

బీసీ కమిషన్ ఛైర్మన్‌గా "బీసీ నోట్‌బుక్ – భారత రాజ్యాంగంలో బీసీల అంశాలు" అనే పుస్తకంలో అనేక విషయాలు పొందుపరిచాను. ఆ పుస్తకం అధ్యయనానికి మరింత తోడ్పడుతుంది. ఈ కీ–నోట్ ప్రసంగం, ఆ పుస్తకం రెండూ కలిసి మరిన్ని అధ్యయనాలు చేయడానికి ఉపకరిస్తాయి. ఈ అవకాశం కల్పించిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కె. సీతారామారావుగారికి, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణిగారికి, తదితరులందరికి కృతజ్ఞతలు.

**(సంభాషణలతో పుస్తకాలు, వ్యాసాలు అందుబాటులోకి తేవడంలో సహకరించిన గనుముల జ్ఞానేశ్వర్, జి.రాములు, విద్యాసాగర్, ఐఏఎస్; గంటా మనోహరం, వి.జి.ఆర్. నారగోని, బీసీ మిత్రులు కొండలరావు, ప్రొఫెసర్ కె. మురళీమనోహర్, ప్రొఫెసర్ సింహాద్రి, డా॥ కత్తి పద్మారావు, ఎ. గవర్రాజు, ప్రొఫెసర్ ఇ. వెంకటేశం, సోషల్ థింకర్స్, వాట్సప్ గ్రూపు సభ్యులు, ఇంకా అనేకమందికి ధన్యవాదాలు.)**

(సమాప్తం)



**- బి ఎస్ రాములు**
**బీసీ కమిషన్ మాజీ చైర్మన్**
**8331966987**

# ఇద్దరు ఉద్యోగులను మింగిన గుండెపోటు

## ఓ టీచర్, తహసిల్దార్‌ల మృతి

**హనుమకొండ,ఏప్రిల్20(ప్రజా మంటలు):** వేర్వేరు ఘటనల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తహసీల్దార్ గుండెపోటుతో మృతి చెందారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు హనుమకొండ జిల్లాకు చెందిన వ్యక్తి కాగా, తహసీల్దార్ మహబూబాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి. హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న తౌటం సదానందం(53) బుధవారం రాత్రి గుండెపోటుకు గురయ్యారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని తన నివాసంలో రాత్రి సదానందం వాంతులు చేసుకున్నాడు. దీంతో మెడిసిన్స్ కోసమని మెడికల్ షాపునకు వెళ్లగా.. అక్కడే కుప్పకూలిపోయాడు. ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధా రించారు. అనంతరం సదానందం మృతదేహాన్ని.. ఆయన స్వగ్రామ మైన కమలాపురానికి తరలించారు. సదానందం మృతదేహానికి తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. సదానందంకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం తహసీల్దార్ ఎండీ ఫరీదుద్దీన్ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ నెల 19న ఆర్డీవో కొమురయ్యతో కలిసి రైల్వే 3వ లైన్ నిర్మాణ పనుల కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం అధికారికంగా ఇస్తున్న ఇఫ్తార్ విందులో పాల్గొని కేసముద్రంలోని ఇంటికి వెళ్తుండగా ఛాతిలో నొప్పి వస్తుందని సిబ్బందికి తెలుపగా ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం అందించి నప్పటికీ ఫలితం లేకుండాపోయింది. మృతదేహాన్ని హనుమ కొండలోని ఆయన స్వగృహానికి రాత్రి తరలించారు. తహసీల్దార్ హఠాన్మరణంతో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక సంతాపం తెలిపారు.

# వీఆర్‌వో వ్యవస్థతో పనిలేదు

## హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

## 28లోగా వాదనలు సమర్పించాలని ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజా మంటలు):** తెలంగాణలో వీఆర్వో వ్యవస్థ రద్దుకుసంబంధించిన అంశంపై తెలంగాణ హైకోర్టులో



వాదనలు ముగిశాయి. వీఆర్వోలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లను సుదీర్ఘకాలం విచారించిన హైకోర్టు ఈనెల 28లోగా లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశించిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా పలు అంశాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. వీఆర్‌వో వ్యవస్థ రద్దు విధాన నిర్ణయం తెలిపింది. రాష్ట్రంలో రెవెన్యూ రికార్డులను డిజిటలైజ్ చేయడంతో వీఆర్వో వ్యవస్థతో పనిలేకుండా పోయిందని తెలంగాణ సర్కార్ హైకోర్టుకు తెలిపింది. వీఆర్‌వో చట్టాన్ని రద్దుచేస్తూ వీఆర్‌వోలను ఇతర ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్.తుకారాంజీలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. వీఆర్వో వ్యవస్థ రద్దుకు గల కారణాలతో పాటు బదిలీల అంశానికి సంబంధించిన వివరాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వీఆర్‌వో వ్యవస్థను రద్దు చేయడం విధాన నిర్ణయమని ఏజీ తెలిపారు. వీఆర్‌వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. సర్కార్ తీసుకున్న నిర్ణయాన్నిసవాల్ చేసేహక్కు ఉద్యోగికి లేదని పేర్కొన్నారు. వీఆర్‌వోల వేతనం, స్థాయికి తగ్గకుండా వారిని ఇతర శాఖల్లో నియమించినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తీసుకున్న రద్దు నిర్ణయాన్ని కొంతమంది వీఆర్వోలు ఆమోదించారని...కేవలం 60 మంది మాత్రమే విధుల్లో చేరలేదని వివరించారు. రెవెన్యూ శాఖలోని పోస్టుల్లోనే చేరాలని కోరుకునే హక్కు వీఆర్వోలకు లేదన్నారు.

# బ్రిటన్‌లో హైదరాబాద్ యువతి మృతి

## బీచ్ అలల్లో చిక్కుకుని మృత్యువాత

**హైదరాబాద్,ఏప్రిల్20 (ప్రజా మంటలు):** బ్రిటన్‌లో హైదరాబాద్ యువతి మృతి చెందింది. సాయి తేజస్వి అనే యువతి క్రాన్ఫీల్డ్ యూనివర్సిటీలో ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ చేస్తోంది. అయితే ఏప్రిల్ 11న బ్రైటన్ బీచ్ వద్ద అలల్లో చిక్కుకుని సాయి తేజస్వీ మరణిం చింది. అప్పటినుంచి తేజస్వి మృతదేహం vx ఆసుపత్రిలోనే ఉంది. తమ ఒక్కగానొక్క కూతురు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సాయి తేజస్వి మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె తల్లిదండ్రులు పోలీస్ స్టేసన్ లో ఫిర్యాదు చేశారు. సాయి తేజస్వి మృతదేహాన్ని త్వరితగతిన తమకు అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కుటుంబ సభ్యులు కోరారు.

# తెలంగాణలో బిజెపికి చోటు లేదు

## మంత్రినిరంజన్ రెడ్డి విమర్శలు

**వనపర్తి,ఏప్రిల్20(ప్రజా మంటలు):** బీఆర్ఎస్ ఏర్పాటు, తరవాత జరుగుతున్న సభలతో బీజేపీలో ప్రకంపనలు మొదలయ్యాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. బీజేపీ ఎన్ని కుట్రలు



చేసినా తెలంగాణలో ఆ పార్టీకి స్థానం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో రాష్ట్రం సాధించిన విధంగానే దేశ సంక్షేమం కోసం అంతే పట్టుదలతో ఉన్నారని వెల్లడించారు.తెలంగాణ మోడల్ అభివృద్ధి కోసం దేశం ఎదురు చూస్తుందని, బీఆర్ఎస్ ఏర్పాటుతో దేశ రాజకీయాల్లో పెను మార్పులు వచ్చాయని తెలిపారు. అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశాన్ని అన్ని రంగాలలో భ్రష్టుపట్టిస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని అన్నారు.బీజేపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చాడా

**బాటసారులకు 'చల్లని నీరు' తో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ సేవ**

**చిగురుమామిడి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం గునుకుల పల్లె గ్రామ మెయిన్ రోడ్ చౌరస్తా వద్ద లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అధ్యక్షులు గాదే రఘునాథ్ రెడ్డితో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం వేసవి



కాలంలో భాగంగా ఏర్పాటు చేసే చలివేంద్రాన్ని ప్రారంభించి పలువురికి చల్లని నీరు అందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.... ఇలాంటి మెయిన్ రోడ్డు చౌరస్తాలో వద్ద బాటసారిలకు చలివేంద్రాలు ఇంతగానో ఉపయోగపడతాయని తెలిపారు గత పది సంవత్సరాలుగా రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవల పనిచేస్తుందని గ్రామంతో పాటు మండలంలో నియోజవర్గం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు చదువు కు కావలసిన సామాగ్రి తో పాటు క్విజ్ ఆటపాట తో యువకులకు వాలీబాల్ క్రికెట్ డివిజన్ స్థాయి టోర్నమెంట్ ఇలా అనేక పలు సామాజిక సేవ కార్యక్రమంలో ముందుంటుందని కొనియాడారు మున్ముందు అనేక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని తన తల్లి లక్ష్మి పేరు మీద ఏర్పాటు చేసిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదే రఘునాథరెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రజా గాయకుడు పల్లె నర్సింహా, అందే చిన్నస్వామి, బూడిద సదాశివ, కంది రాజశేఖర్ రెడ్డి, గునకుల లక్ష్మారెడ్డి, బజారు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ టోల్ 1930 పై అవగాహన కల్పించిన సీ.ఐ. ప్రవీణ్ కుమార్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం మాట, పాటల రూపంలో వివిధ అంశాల పట్ల ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా సిఐ




ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ టోల్ 1930 పై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు, మూఢ నమ్మకాలు, ట్రాఫిక్ సూచనలు, డయల్ 100, బాల్య వివాహాలు, సీసీటీవీ కెమెరాలు, గుట్కా, గంజాయి వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. వృద్ధ తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాలని తెలిపారు. సామాజిక అంశాలపై పాటల ద్వారా, సైబర్ క్రైమ్స్ పై నాటిక ద్వారా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై మహేందర్, గ్రామ సర్పంచ్ రజిత, పోలీసు సిబ్బంది, కళాబృందం ఇంఛార్జి ఏఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజ్, చిరంజీవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడే వడ్లకొండలో "బలగం సినీ తారలకు అభినందన సభ"

**పోస్టర్ ఆవిష్కరించిన బలగం కొమురయ్య పాత్రదారి సుధాకర్ రెడ్డి**

**జనగామ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ జిల్లా ఆద్వర్యంలో ఈనెల 21న విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న బలగం సినీ తారలకు అభినందన సభ జనగామ మండలం వడ్లకొండలో జరిగే అభినందన సభ పోస్టర్ ను బలగం సినిమాలో కొమురయ్య పాత్రదారి సుధాకర్ రెడ్డి గురువారం జనగామలో ఆవిష్కరించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు వడ్లకొండలోని గ్రీన్ఉడ్ హైస్కూల్ లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి తెలిపారు. జనగామ రచయితల సంఘం, (జరసం) అయిలా సోమనర్సింహచారి అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిధులుగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, పి. సీతారాం, పోకల జమున, డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, డాక్టర్ సి. హెచ్. రాజమౌళి పోకల లింగయ్య,బొల్లం శారద,ఇనుముల నర్సయ్య, సలోద్దిన్, రేణుకుంట్ల మురళి, సి. హెచ్. చంద్ర శేఖర్, గుగ్గిల్ల నర్సయ్య, చెన్నోజు నగేష్ కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.



జనగామ జిల్లా తొలిసారిగా సినిమా యూనిట్ రావడం ఒక చరిత్ర అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, ఇనుముల నర్సయ్య, గొలుసుల ఎల్లయ్య, రాంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** తేదీ 20.04.2024 సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జగిత్యాల గారి ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ ఆధ్వర్యంలో రౌడీలను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.




కౌన్సిలింగ్లో భాగంగా రౌడీ షీటర్లకు వారు ఎలాంటి క్రైమ్ లలో కానీ, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా సహకరించగలరని లేని యెడల, ఎమ్మార్వో దగ్గర బైండ్ ఓవర్ కొరకు పంపుతామని కౌన్సిలింగ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- తెలంగాణ మోడల్ దేశ వ్యాప్తం కావాలి

**దేవరుప్పుల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఇప్పుడు దేశానికి కావల్సింది గుజరాత్ మోడల్ కాదు...అది ఫెయిల్ అయింది. తెలంగాణ మోడల్ దేశ వ్యాప్తం కావాలి. అతి తక్కువ కాలంలో తెలంగాణ దేశంలో అన్ని రంగాల్లో ముందుండటమే ఇందుకు నిదర్శనం. అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం సీతారపురం, చిప్పరాళ్ల బండ తండా, పొట్టిగుట్ట తండా, ధర్మగడ్డ తండా, గ్రామాలు కలిపి సీతారపురం స్టేజి వద్ద, సీత్య తండా, లకావత్ తండా, లక్ష్మణ్ తండా, పడమటి తండా %ళి%డీ%రి% కలిపి ధర్మపురం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బి అర్ ఎస్ కు తిరుగులేదు. తెలంగాణలో ప్రతిపక్షాలకు జనాదరణ లేదు. బిఆర్ఎస్ గెలుపునకు ఎదురు లేదు. ఇక ఇప్పుడు కాలవల్సింది దేశానికి సీఎం కెసిఆర్ మార్గదర్శనం. దేశం మొత్తం కెసిఆర్ కోసం ఎదురు చూస్తున్నది. ప్రజలంతా కెసిఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలి. కేంద్రంలో, రాష్ట్రంలో మన పాలనే ఉండాలి. అప్పుడే రాష్ట్రం, దేశం మొత్తం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. అభివృద్ధి నిరోధకులకు అడ్డుకట్ట వేయాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అభివృద్ధి, సంక్షేమాలపై విస్తృత ప్రచారం కల్పించాలి. సీఎం కేసీఆర్ కు అండగా ఉండాలి. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపు నిచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ లాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేలా ప్రజలను సమాయత్తం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటిటికీ తీసుకెళ్లే బాధ్యత బీఆరెస్ పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. మరోవైపు తెలంగాణ పట్ల కేంద్ర వైఖరిని మంత్రి దుయ్యబట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్షతతో వ్యవహరిస్తున్నది. తెలంగాణ అభివృద్ధికి సహకరించకపోగా, అడ్డుపుల్ల వేస్తున్నది అన్నారు. సీఎం కెసిఆర్ తెలంగాణను అన్ని



రంగాల్లో అగ్రగామిగా నిలిపారు. దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని మంత్రి వివరించారు. ఇక, తాను పాలకుర్తి నియోజకవర్గంలో కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంతున్ననాని, సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని సమైక్య పాలనలో నిరాదరణకు గురైన పల్లెలు నేడు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సమృద్ధిగా సాగునీరు, 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా మారాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాలలో రాష్ట్రం దేశంలోనే నెం.1 గా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, ముఖ్యులు, కార్యకర్తలు యువత విభాగం రైతుబంధు సమితి బాధ్యులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ విభాగాల బాధ్యులు, ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

**ధర్మపురి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు గారి సూచనలతో గురువారం రోజున ధర్మపురి మండలంలోని అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించడం జరిగింది. 1) ఆరేపెల్లి - కొండురి మల్లేష్, 2) దొంతాపూర్- నార్ల ప్రతాప్, 3) రాయపట్నం-పాయిల శరత్, 4) తీగల ధర్మారం - గంధం హరీష్, 5) గాదేపెల్లి - కొండ రాజేందర్, 6) రాజారాం - షేక్ ఫరీద్, 7) జైన - కోరుట్ల రాజశేఖర్, 8) కొస్నూర్ పల్లె - బోల్లాడి గంగారెడ్డి, 9) దమ్మన్నపేట్ - దూడ లక్ష్మణ్, 10) దోనూర్ - కండ్లె రవి, 11) నక్కలపేట్- పెరుమండ్ల వినయ్, 12) తిమ్మాపూర్- మెంగని వెంకటేష్, 13) బూరుగుపల్లి - కల్లు రజినీకాంత్ 14) తుమ్మనాల -వెల్ముల మల్లేష్, 15) నేరెళ్ళ - రాకేష్ మామిడిపెల్లి, 16) గోవింద్ పల్లె - పురంశెట్టీ మహేష్, 17) అక్షయపల్లే - రామోల్ల వెంకటేష్, 18) బుద్దేష్ పల్లె - పసునూరి శ్రీకాంత్, 19) నర్సయ్య పల్లె-దవన్ పెల్లి రాజ్ కుమార్, 20) నాగరం - ప్రశాంత్ సుద్దాల, 21) కమలాపుర్- ఒడ్డేటి నిరంజన్, 22) రామయ్యపల్లే- కలమడుగు గణేష్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు (మాజీ జెడ్పీ చైర్మన్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నూతనంగా నియమితులు అయిన గ్రామ యూత్ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులు



అయిన గ్రామ యూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపి గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు పైన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంగణభాట్ల దినేష్, ధర్మపురి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందేని మొగిలి,వేముల రాజేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సర్ద సాయి కిరణ్, ,ధర్మపురి యూత్ టౌన్ అధ్యక్షులు అప్పం తిరుపతి, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షుడు శ్రవణ్,సీనియర్ నాయకులు చిలిముల లక్ష్మణ్, ఆయ్యోరి మహేష్, మహేందర్ మరియు పరశురామ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రి స్కూల్ వార్షికోత్సవం

- ఆట, పాటల విద్య ద్వారానే పిల్లల్లో నైపుణ్యాభివృద్ధి

**జగిత్యాల రూరల్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఆట, పాటల విద్య ద్వారానే పిల్లల్లో నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రాలలో ప్రి స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ 6 సంవత్సరాల లోపు పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల వేగంగా ఉంటుందని ఆ సమయంలో ఆట, పాటలతో కూడిన విద్యను పిల్లలకి అందిస్తే వారిలో శారీరక, మానసిక అభివృద్ధితో పాటు ఇతర నైపుణ్యాలు అలవడి వారు చురుకుగా ఉంటారని వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు అందిస్తున్న ఆట,పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధన, సిలబస్ గురించి తల్లులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి పిల్లలచే మంచి అలవాట్లు, కథలు, పాటలు, ఆటలు సృజనాత్మక కార్యక్రమములు అందరిముందు ప్రదర్శింపజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లల అసెస్మెంట్ కార్డ్స్ ను తల్లిదండ్రులకు అందించారు. 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో




ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు క్రిస్టియానా, శైలజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, సుగుణ, అంగన్వాడి టీచర్లు సంకోజు పద్మారాణి, జమున, శైలజ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బలగం సినిమా ఫేమ్ "కొమురయ్య" సుధాకర్ రెడ్డికి ఘన సత్కారం

**జనగామ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** జనగామ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ' బలగం ' సినిమా ఫేమ్' "కొమురయ్య" (సుధాకర్ రెడ్డి) ను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు బుస్సా సిద్దేశ్వర్రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి విద్యార్థులకు చక్కని సందేశం ఇచ్చారు. విశిష్ట అతిథి బలగం సినిమా ఫేమ్ కొమురయ్య పాత్రధారి కేతిరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఒక దేవాలయము, అందులో చదివిన విద్యార్థులు వారి భావి జీవితంలో ఎవరికినీ హాని కలిగించకుండా, ఇతరులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తారు. సమాజంలో శిశు మందిరాలు ఇంకా ఎన్నో నెలకొల్ప వలసిందిగా " పిలుపునిచ్చారు. ఇక్కడ చదివిన విద్యార్థుల సంఖ్య ఎక్కువ అయితే పోలింగ్ స్టేషన్ ల అవసరం వుండదన్నారు. శిశు మందిర్ ఆచార్యునిగా తన 30 సంవత్సరాల స్మృతులను హాస్యోస్తకంగా విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ లు సంయుక్తంగా విద్యార్థులకు ఆట వస్తువులు అందించారు. పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు బుస్సా సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి జైన రమేష్, ఉపాధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జాయింట్ సెక్రెటరీ పన్నీరు




చంద్రశేఖర్, కోశాధికారి గందె వేణు, పూర్వ అధ్యక్షులు తేలి అశోక్, కోశాధికారి గుణిగంటి రామకృష్ణ, పూర్వ కార్యదర్శి ఫకీర్ యాదగిరి రెడ్డి, బిజ్జాల నవీన్, మంచన హరీష్, గుండా శ్రీకాంత్, సోమ రాజు, ఉపాధ్యాయులు పబ్బ స్వప్న, సంకపల్లి అర్చన, మల్ల లలిత పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కమ్యూనిస్టుల ప్రజా చైతన్య యాత్ర

**సైదాపూర్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో గురువారం సిపిఐ మండల కార్యదర్శి బత్తుల బాబు అధ్యక్షతన జరిగిన ప్రజా పోరుయాత్ర సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర జాతీయ కార్యవర్గ సభ్యులు



మాజీ శాసనసభ్యులు చాడా వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి రాష్ట్ర కార్యదర్శి చెలవెల్లి శంకర్రావు సిద్దిపేట జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి వేణు పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి సదానందం జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్నం సురేష్ మహిళా నాయకురాలు పద్మ, మల్లక్క, లక్ష్మి, హాజరైనారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశములో నిత్యవసర వస్తువుల సరుకులు ధరలు గ్యాస్ వివిధ రకాల పేద ప్రజలపై పన్నుల భారం కార్మికులను శ్రామికులను మోసం చేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీని గద్దె దించాలని ఏకైక లక్ష్యంతో ప్రజా చైతన్య యాత్రను మొదలుపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడపె మల్లేశం సైదాపూర్ మండల సభ్యులు వెంకటేశం రాజేశం, బొల్లి శంకర్, ఆంజనేయులు, కూకట్ల కనకయ్య, సమ్మయ్య, రాజయ్య, రాజారాం, ఆశీర్వాదం, కనకయ్య, రవీందర్, కిరణ్ బాయ్, బాలయ్య, మహేశ్వర్ రెడ్డి, రాష్ట్రస్థాయి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క పాదయాత్రలో కలిసిన హైకోర్టు సభ్యులు కృష్ణకుమార్ గౌడ్

**సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగడుతూ ఎమ్మెల్సీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ పాదయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పాదయాత్ర 35వ రోజు సందర్భంగా



గురువారం పెద్దపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తుండగా తెలంగాణ హైకోర్టు సీనియర్ కార్యవర్గ సభ్యులు న్యాయవాది నాగుల కృష్ణ కుమార్ గౌడ్ సాదారణంగా కలిసి తన మద్దతు పలికారు. ఈ సందర్భంగా నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, హైకోర్ట్ న్యాయవాదుల సంఘం సీనియర్ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా గెలిచినందుకు బట్టి విక్రమార్క శాలువా కప్పి సన్మానం చేసారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలు జీవోలు సృష్టిస్తూ పబ్బం గడుపుతోందని తెలంగాణలో ఎన్నో సమస్యలు నెలకొన్నాయని అలుపెరుగక 35 రోజులుగా ఎమ్మెల్సీ బట్టి విక్రమార్క చేస్తున్న ఈ ప్రయత్నం వల్ల కాంగ్రెస్ కు పునర్ వైభవం చేకూరుతుందని కృష్ణ కుమార్ అన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## తరుగు పేరుతో మోసం చేసే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కు వినతిపత్రం**

**హుస్నాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లాలో వడ్ల కొనుగోలు సెంటర్ల యందు రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వము నిర్ణయించిన ధర కన్నా తక్కువ కొన్న మరియు



తరుగు పేరుతో మోసం చేసే రైస్ మిల్లర్లు బాయిలర్ మిల్లర్ల పై అధికారులతో దాడులు చేయించి స్టాక్ వివరాలు మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న రైతుల వివరాలు తెలుసుకొని వెంటనే మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసే ఐకెపి గానీ సొసైటీ గాని మరియు వ్యవసాయ మార్కెట్లు రైతులకు హమాలీ ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఇవ్వడంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జస్వంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పదాధికారులు మరియు మండల శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 23 ఆదివారం పెద్దపల్లి లో.... "బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం"

**హైదరాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా వున్న బ్రాహ్మణ సేవ సంఘం (టిబిఎస్ ఎస్ఎస్) ఆధ్వర్యంలో "బ్రహ్మ గర్జన " కార్యక్రమ నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఈనెల 23న పెద్దపల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, కోశాధికారి సముద్రాల విజయ సారధి తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చే సభ్యులందరూ, కార్యవర్గ సభ్యులు, జిల్లా.బాధ్యులు కొంత చొరవ చూపించి పెద్ద ఎత్తున మన సభ్యులు వచ్చేలా రూపకల్పన జేయాలని, మీ అభిప్రాయాలను, మనం చేయబోయే డిమాండ్స్ ని మీ వివరాలతో పేపర్ పై రాసి ఇస్తే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో 33 జిల్లాలకు కమిటీ ల ఏర్పాట్లు మరియు బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని, జిల్లాల వారీగా నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

## సంగెమ్ అంగన్వాడీ కేద్రంలో గ్రాడ్యువేషన్ డే

**కోరుట్ల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం సంగెమ్ గ్రామములోని అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యువేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ



సర్పంచ్ చెప్యాల నర్సయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో పోటీ తత్వం పెరుగు తుందని, వారికి చదువు పట్ల ఆసక్తి ఏర్పడుతుందని పేర్కొన్నారు విద్యార్థులను ఒకటవ తరగతికి ప్రమోట్ చేస్తూ సర్టిఫికెట్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెనిగారపు సాగరిక, వార్డ్ మెంబర్లు దోనే రాజు, గోపిడి లక్ష్మా రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైసర్ షమీమ్ సుల్తానా, జి. రజిత, సిహెచ్. విజయలక్ష్మి ఆయాలు సరస్వతి, కమల పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం ధర్మారం, ఐలపూర్, కల్లూరు, మాధాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గురువారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీర్ మన రాష్ట్రములో వ్యవసాయానికి పెద్ద పీట వేశారణి, రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని రైతే దేశానికి వెన్నెముక అని అందుకే దేశం లో ఎక్కడ లేని విధంగా రైతు బంద్ పతకం తో కేసీర్ రైతులను ఆదు కుంటున్నాడని సాగునీటి ప్రాజెక్ట్ లతో ప్రతి ఎకరాకు నీరు అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా రైతుల అకౌంట్ ల లోకే డబ్బు వస్తుందని దీని ద్వారా రైతే రాజావుతాడని అన్నారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్, రైతుబందు జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్ రావు, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ చైర్మన్ లు మరియు బీ.ఆర్.ఎస్. నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు

**గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలలో భాగంగా గురువారం తిర్మలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు



కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు (మాజీ జెడ్పీచైర్మన్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, క్యాస గంగాధర్, ఆంజనేయులు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు తడగొండ విజయ్, లచ్చయ్య, షైక్ బషీమియా, హుస్సేన్ నేరళ్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

### పాల్గొన్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరుల కోసం ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందు లో బాగంగా ఈరోజు హుస్నాబాద్ పట్టణం కేజేఆర్ గార్డెన్ లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్




కుమార్ అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక అని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జె.పి. వైస్. ఛైర్మెన్ రయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు అయుబ్ కాన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జనగామ జిల్లా కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు బలగం సినిమా కొమురయ్యకి త్రైత శకం 45 తెలుగు క్యాలెండర్ ను అందజేసిన జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్**



## గాంధీలో రెండు అరుదైన చికిత్సలు సక్సెస్

- ఉమ్మడి ఏపీలో ఇదే ఫస్ట్ ట్రీట్మెంట్
- అధునాతన 190 సీరిస్ ఎండోస్కోపి మెషిన్ తో చికిత్స
- గాంధీ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యుల ఘనత

**సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి సారిగా ఎకలాసియా కార్డియా అనే అన్నవాహిక కు సంబందించిన క్లిష్టతరమైన ఎండోస్కోపి ట్రీట్మెంట్ ను గాంధీ



ఆసుపత్రిలో వైద్యులు విజయవంతంగా చేశారు. గ్యాస్ట్రోఎంటరాలజీ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం హైదరాబాద్ యాకత్పూరా కు చెందిన బిల్కస్ ఫాతిమా(30), ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కు చెందిన హేమలత (25)లు గత కొంతకాలంగా ఆహారం తినే సమయంలో అన్నవాహిక నుంచి లోనికి ఫుడ్డు సక్రమంగా వెళ్ళకపోతుండటంతో ఇబ్బంది పడుతుండేవారు. తినే ఆహారం లోనికి వెళ్ళే సమయంలో అన్నవాహిక లోని కండరాలు బిగుసుకుపోవడంతో ఫుడ్డు లోనికి వెళ్ళేది కాదు. దాంతో వీరు తగిన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రిలో ఇటీవల అడ్మిట్ అయ్యారు. పలు వైద్య పరీక్షలు నిర్వహించిన గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం వైద్యులు చివరికి వీరు ఎకలాసియా కార్డియా ఇబ్బందితో బాధపడుతున్నట్లు గుర్తించారు. అత్యంత క్లిష్టమైన చికిత్స అవసరం పడగా వీరికి పీఓఈఎమ్ విధానం ద్వారా గాంధీలో గురువారం వీరి ఇద్దరికి 190 సిరీస్ ఎండోస్కోపి అత్యాధునిక మెషీన్ సాయంతో కిమ్స్ ఆసుపత్రి వైద్య నిపుణులు శ్రీకాంత్ సహకారంతో విజయవంతంగా అన్నవాహిక లోని బిగుసుకున్న కండరాలను కత్తిరించి, ఎండోస్కోపి సాయంతోనే తిరిగి స్టిచేస్ వేసి, విజయవంతంగా ట్రీట్మెంట్ చేశారు. వీరిద్దరి హెల్త్ కండిషన్ స్టేబుల్ గా ఉందని, ఒకరోజు తర్వాత వీరిని డిశ్చార్జీ చేస్తామన్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయికృష్ణ, రెసిడెంట్ డాక్టర్లను గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు అభినందించారు. మొట్టమొదటిసారిగా ట్రీట్మెంట్ ను సక్సెస్ గా చేయడం గొప్ప విషయమని, ఇదే చికిత్సకు ప్రైవేట్



ఆసుపత్రుల్లో 1.50 లక్షల బిల్లు చేస్తారన్నారు. ఇది గాంధీ ఆసుపత్రి వైద్య నిపుణుల వృత్తి నిబద్ధతకు నిదర్శనమని , పేదలకు ప్రతినెలా ఇలాంటి ట్రీట్మెంట్లను రెండుసార్లు చేస్తామని, ఇప్పుడిప్పుడే 190 సీరిస్ ఎండోస్కోపి మెషిన్, ట్రీట్మెంట్ విధానంపై తాము, తమ డాక్టర్లు ట్రైనింగ్ తీసుకుంటున్నామని,త్వరలో శిక్షణ పూర్తి చేసుకొని ఇతర నిపుణుల సహకారం అవసరం లేకుండానే సర్జరీలు చేయాల్సిన ఎండోస్కోపి ట్రీట్మెంట్ ను ఇక గాంధీలో రెగ్యులర్ గా తామే చేస్తామని హెచ్ఓడీ ప్రొ.శ్రవణ్ కుమార్ వివరించారు. అత్యాధునికమైన 190 సిరీస్ ఎండోస్కోపి మెషిన్ రెండింటిని తమ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఇటీవల 3 కోట్లతో కొనుగోలు చేసి గాంధీ ఆసుపత్రికి అందచేసిందని, పేదలకు తాము చేసే ఉచిత వైద్యానికి ప్రభు త్వం తమకు అండగా నిలుస్తున్న వైద్య శాఖ ఉన్నతాధికారులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు గ్రాస్ట్రో ఎంటరాలజీ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## కోరుట్లలో ఠాగూర్ ప్రవీణ్ సింగ్‌ను హత్యచేసిన నిందితుల అరెస్ట్

**కోరుట్ల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల లో ఠాగూర్ ప్రవీణ్ సింగ్ ను హత్యచేసిన నిందితుల అరెస్ట్. వివరాల్లోకి వెళ్తే కోరుట్ల పట్టణం లో ఈ నెల 16-4-2023 రోజున రాత్రి అందదా 11-30 గంటలకు పాత కక్షలు మరియు మృతుడు కటిక వాడకు చెందిన జగదీశ్వర్ భార్యకు ఫోన్ చేసి ఆమెను లైంగింకా వేదిస్తున్నాడని అనుమాన%శీ%తో నిందితులు మనస్సులో పెట్టుకొని ప్రవీణ్ సింగ్ ను చంపుదామని ఉద్దేశ్యంతో కోరుట్ల లోని ఐలాపూర్ దర్వాజ సమీపంలో గల కోర్టుకు వెళ్లే సందిలో విచక్షణ రహితంగా సాపాతి బండ రాళ్లతో మరియు బీరు సీసా లతో ప్రవీణ్ సింగ్ ను క్రింద తెలిపిన ఐదుగురురు వ్యక్తులు మరియు మరికొంత మంది ప్రొద్బాల%శీ%తో హత్య చేసినారు. 1. పోటుచందా రాహుల్ రాజ్ తండ్రి చంద్రమౌళి రాజ్, వయసు 20 సంవత్సరాలు 2. పోగొల రాజేష్ తండ్రి భూమయ్య 24 సంవత్సరాలు 3. ఓరుగంటి వెంకటేష్ తండ్రి గంగాధర్ వయస్సు 24 సంవత్సరాలు 4. బోయిని కళ్యాణ్ఏసాగర్ అలియాస్ మంచోడు తండ్రి సత్యనారాయణ 5. గుమ్మడి శశి కుమార్ తండ్రి రమేష్ వయసు 29 సంవత్సరాలు వివరాల్లోకి వెళ్తే నిందితులు ఠాగూర్ ప్రవీణ్ సింగ్ పై విచక్షణ రహితంగా దాడి చేసి చనిపోయినదని అక్కడి నుండి పారిపోయారు విషయం తెలుసుకున్న ప్రవీణ్ సింగ్ బంధువులు అక్కడి నుండి కోరుట్ల లోని ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అతని పరిస్థితి తీవ్రంగా విషమించడ%శీ%తో కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ నుండి కూడా హైదరాబాద్ లోని గాంధీ హస్పెటల్ కి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ తేదీ :17-4-2023 రోజు రాత్రి 7:29 గంటలకు మరణించాడు. ప్రవీణ్ సింగ్ తల్లి పిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో 9 మంది పై కేసు నమోదు చేయనైంది ఆ తర్వాత నిందితులు ఆచూకీ వెతకడం గురించి మెట్పెల్లి డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు కోరుట్ల %జ×% ప్రవీణ్ కుమార్ మరియు %హా×% సతీష్ కుమార్ తో రెండు టీంలు ఏర్పడి నిందితుల గురించి వెతుకుతుండగా తేదీ: 20-4-2023 రోజున



వేములవాడకు వెళ్ళు దారిలో ఎకిన్ పూర్ శివారులో హత్య హత్య చేసిన ఐదుగురు నిందితులను పట్టుకొని నిందితుల నుండి రెండు మోటారు సైకిళ్లను ఐదు సెల్ ఫోన్ లను హత్య చేయడానికి ఉపయోగించిన సాపతి బండ రాళ్లను స్వాధీన పరుచుకుని కోర్టులో హాజరు పరచడం అలాగే ఠాగూర్ ప్రవీణ్ సింగ్ హత్య సంబంధం ఉన్న మిగతా నేరస్తులను కూడా కేసు దర్యాప్తు అనంతరం కోర్టు నందు హాజరుపరచబడును ఇట్టి కేసులో నిందితులను త్వరగా చాకచక్యంగా పట్టుకున్నందుకు కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్సై సతీష్ మరియు సిబ్బందిని జగిత్యాల ఎస్పీ భాస్కర్ మరియు మెట్ పల్లి డిఎస్పి రవీందర్ రెడ్డి అభినందించారు.

## కోవిడ్ పాండమిక్... ఎన్నో సవాళ్ళు.... మరెన్నో బాధ్యతలు.

- సూపరింటెండెంట్ గా 3 ఏండ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రొ. రాజారావు
- బతికి బయట పడిన అనేక మంది ఇళ్ళలో ప్రొ. రాజారావు ఫోటో

**సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ లో ప్రముఖ సర్కారు దవాఖానగా వెలుగొందుతున్న గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రొఫెసర్




ఎం.రాజారావు కరోనా పాండమిక్ లో ఎన్నో సవాళ్ళను అధిగమించి, కోవిడ్ నోడల్ కేంద్రంగా గాంధీ ఖ్యాతిని దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయికి తీసుకెళ్ళారు. వేలాది మందికి కోవిడ్ కాలంలో వృత్తి నిబద్ధతతో ప్రాణాలు తెగించి వారికి వైద్య సేవలు అందించి, వారికి మరోజన్మ కల్పించిన గాంధీ వైద్య సిబ్బందికి ఒక రథసారథిగా ముందుడి నడిపించిన ఘనత రాజారావు కే దక్కుతుంది. కోవిడ్ పాండమిక్ లో రోజుకు 18 గంటల పాటు ఆసుపత్రిలోనే ఉండి , సిబ్బందిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన రాజారావు కు సంబందించిన ప్రత్యేక ఆర్టికల్స్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన బ్రిటిష్ మెడికల్ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. తన కరోనా పాండమిక్ అనుభవాలను ప్రొ. రాజారావు గురువారం మీడియాతో పంచుకున్నారు. అటు కుటుంబానికి, ఇటు మిత్రులకు దూరంగా రెండేళ్ళకు పైగా కరోనా పాండమిక్ లో ఎక్కువ కాలం గాంధీ ఆసుపత్రికి పరిమితమయ్యాయని, చెప్పారు. రాజారావు వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ, అడిషనల్ డీఎమ్ఈ గా ప్రమోషన్ ఇచ్చింది. అటు ముఖ్యమంత్రి కేసీఆర్, ఇటు హెల్త్ మినిస్టర్స్ ఈటల రాజేందర్, హరీష్ రావు లతో పాటు వేలాది మంది పేషంట్ల మదిలో సుస్థిర స్థానం సంపాదించుకుని, మన్ననలను పొందిన రాజారావు మరింత కాలం గాంధీ ఆసుపత్రిలో నిరుపేద పేషంట్లకు వైద్య సేవలు అందించాలని అంతా కోరుకుంటున్నారు. కరోనా లాంటి భయంకరమైన





వ్యాధిబారి నుంచి గాంధీ లో ట్రీట్మెంట్ పొంది, బతికి బయట పడిన అనేక మంది పేషంట్లు ఇప్పటికీ తమ ఇండ్లల్లో రాజారావు ఫొటో పెట్టుకొని తమ కృతజ్ఞతలను తెలియచేస్తుండటం విశేషం.

## ఎల్కతుర్తిలో ట్రాక్టర్ చోరీ

### చాకచక్యంగా పట్టుకున్న ఎస్.ఐ. పరమేష్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామానికి చెందిన కొమ్మరాజుల మహేష్ బాలాజీ గ్రానైట్ కంపెనీలో పని అనంతరం ట్రాక్టర్ ను అక్కడే పార్కు చేసి వెళ్లారు. అదే రోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు అట్టి ట్రాక్టర్ ను దొంగలించబడినది ట్రాక్టర్ యజమాని మహేష్ 01/04 2023 రోజున పోలీస్ స్టేషన్లో



ఫిర్యాదు చేయడమైనది ఎల్కాతుర్తి పోలీస్ విభాగం దొంగలించబడిన టైం నుండి సీసీ కెమెరాలో తనిఖీ చేయగా కరీంనగర్ డిస్ట్రిక్ట్ బ బావుపేట గ్రామంలో ఏ1 శంకర్ సింగ్ రాథోడ్ సన్నాఫ్ దీప్ సింగ్ బావుపేట్ ఏ2 రాకేష్ గైనగా గుర్తించి 20 04 2023 నాడు ఉదయము 9 గంటలకు ఏ వన్ అభ్యర్థి హుజురాబాద్ లో దొంగలించిన ట్రాక్టర్ ను అమ్మడానికి తీసుకు వస్తుండగా ఎల్కతుర్తి పోలీస్ చాకచక్యంగా నిందితుడు శంకర్ సింగ్ ని ట్రాక్టర్ తో సహా పట్టుకొని విచారించగా నిందితుడు నేరం ఒప్పుకోగా అట్టి ట్రాక్టర్ టిఎస్ 02యూసి3599/ టిఎస్ 02యూసి 3601 దొంగతనానికి ఉపయోగించిన టూ వీలర్ బైక్ ఏపిర 15ఏజిర 4794 బైకును స్వాధీనపరచుకొని ఏ1 శంకర్ సింగ్ ను రిమాండ్ కు పంపించడం అయినది ఏ2 రాకేష్ గైనా పరార్ లో ఉన్నట్లు తొందర్లో అతన్ని పట్టుకుంటామని ఏసిరపి శ్రీనివాస్ తెలిపారు. దొంగల ముఠా ను పట్టుకున్నందుకు ఎస్సై ని, కానిస్టేబుల్లను ఏసీపి అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పీటీసీ వంగ రవీందర్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ చండేపల్లి వంగర గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాలను ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంటయపల్లి గ్రామ సర్పంచ్ గుంటి ఓదేలు, కొత్తకొండ సర్పంచ్ దూడల ప్రమీలా సంపత్, ఎంపిటిసి యాటపోలు రాజమణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జనగామలో చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు

### ఆర్టీసీ చౌరస్తా వద్ద అన్నదానం

**జనగామ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73 వ జన్మదిన వేడుకలు జనగామ నియోజక వర్గ



ఇంచార్జీ రామిని హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎం.సి.హెచ్. హాస్పిటల్ లో బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆర్టీసీ చౌరస్తా వద్ద 1000 మందికి అన్నదానం చేశారు. జనగామ నియోజక వర్గ ఇంచార్జీ రామిని హరీష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఇంకా వంద సంవత్సరములు తెలుగు ప్రజలకు సేవ చేయాలని కొరారు. పుట్టిన రోజు కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, పరకాల శ్రీనివాస్ గౌడ్, చీకట్ల నవీన్ గౌడ్, తాళ్ళపల్లి ఏల్లేష్, ఆకుల దుర్గ ప్రసాద్, భైరు బాబు, నామాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం కృష్ణ, ఎండీ చోటమియ, ఎండీ ఎక్బల్, ఎండీ సీరాజ్, గుగులోతూ కనకరాజు, కొణిదల కిషన్ ప్రసాద్, సురుగు సతీష్ గౌడ్, ఎండీ ఖాలీమ్, బాబ్జీ, కాడారి ప్రవీణ్, సిద్ధయ్య, కొంతం రమేష్, కొత్తపల్లి ధనసాగర్, సీసా శ్రీధర్, చెప్పాలా ప్రసాద్, నాగరాజు, జంపీ, గోళ్ల శ్రీనివాస్ రావు, కనుగంటి నర్సయ్య, బండ లక్ష్మాయ్యా, బల్నే రమేష్, సుద్దాల సురేష్,వుల్లేంగుల అన్వేష్, సన్నీ, ఆమనగంటి శ్రీకాంత్, దేవునూరీ సంపత్, మంచాల అరవింద్,గోపి, ఆంజనేయులు, నర్సింహులు, నేనవత్ గణేష్, భూక్యా లాలూ, తేజవత్ అజయ్, తరుణ్, శ్రీకాంత్, రవి కుమార్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 20 (ప్రజామంటలు).** ఇబ్రహీంపట్నం మండలంలో యమాపూర్, పకీర్ కొండాపూర్, గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతుల మేలు కోసమే ప్రభుత్వం



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టబాటు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జెడ్పిటిసి కంటం భారతి, యామాపుర్ సింగిల్ విండో చైర్మన్ అంకితి రాజన్న, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి శక్తివంచన లేని కృషి

## జన్మదినం సందర్భంగా సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడి

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రజల చిరకాల వాంచితమైన ప్రత్యేక రాష్ట్ర అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి సల్ప గలమని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ ఉద్ఘాటించారు. తన జన్మదిన సందర్భంగా గురువారం హైదరాబాద్ నుండి ఈశ్వర్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ, తనకు జన్మదిన వేడుకలను నిర్వహించు కోవడం అలవాటు లేదని, అయితే మేడారం ఎమ్మెల్యేగా గెలుపొందాక గోదావరిఖనిలో మానసిక



వికలాంగుల పాఠశాలలో అభం శుభం తెలియని చిన్నారుల మధ్య రెండు, మూడేళ్ళుగా జన్మదినం జరుపు కున్నానని, తర్వాత తన నియోజకవర్గ కేంద్ర మైన ధర్మపురి లో కొన్నేళ్ళుగా అభిమానులు పెద్ద ఎత్తున జన్మదినం జరుపడం మరుపురాని సంఘటనలని అన్నారు. తాను బాల్యం నుండీ పేద ప్రజల పక్షాన నిలవాలనే కోరిక కలవాడినని, తన సోదరులు, తాను సింగరేణి బొగ్గు బావులలో పని చేసే వారమన్నారు. సింగరేణి కార్మికుల నేతగా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశానని, అదే భూమికతో తెలంగాణ కోసం ఉద్యమాలు నిర్వహించామని, నేడు ప్రజల కోసం పాటు పడడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛితమైన ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని, ఇక బంగారు తెలంగాణ సాధించడమే మిగిలిందని, సిఎం కేసిఆర్ తనకు అప్పగించిన సంక్షేమ శాఖలకు న్యాయం చేస్తూ, పేద ప్రజల సంక్షేమానికి రాజీలేని కృషి సల్పుగలమన్నారు.

**మంత్రి ఈశ్వర్ పుట్టిన రోజున దేవాలయంలో ప్రత్యేక పూజలు**

ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి, ధర్మపురి శాసన సభ్యుడు, కొప్పుల ఈశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని, భ్రారాస నేతల ఆధ్వర్యంలో దేవస్థానంలోని ప్రధానాలయాలలో గోత్రనామ యుక్త ప్రత్యేక పూజలను, ఆ యుష్య హెూమం నిర్వహించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామయ్య, సభ్యులు సురేష్, పద్మ, సురేందర్, నరేష్, రమా వేంకటేశ్వర రావు,మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, నేతలు శ్యాం, రాజేశ్, అశోక్, శేఖర్, వేణు, మల్లేశం, విజయలక్ష్మి, లక్ష్మణ్, కౌన్సిలర్లు, భారాస జిల్లా, మండల నేతలు పాల్గొన్నారు. నంది విగ్రహ కూడలిలో ఈశ్వర్ జన్మదిన కేక్ కట్ చేసి, పంచుకున్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, మార్కెట్ ఛైర్మన్ రాజేశ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రాజేశ్, శ్యామ్, శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో నోట్లతో ఓట్లు కొనే విష సంస్కృతి లేకపోతే, కమ్యూనిస్టులే గెలుస్తారు

**మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో నోట్లు ఇచ్చి ఓట్లు కొని కోట్లు దండుకునే విష సంస్కృతి పోవాలంటే, దమ్ముంటే,నీతి నిజాయితీ ఉంటే, ప్రజలకు సేవ చేయాలని జ్ఞానం ఉంటే, వెంటనే ధామాషా ఎన్నికల విధానాన్ని అమలు జరపండి, ప్రజల్లో ఎవరి స్థానం ఏంటో తేలిపోతుందని జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ జనగామలో జనగామ నియోజకవర్గ ఎన్నికల కమిటీ సమావేశం అందే అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల బిజెపి ప్రభుత్వం ఎన్నికల



సంఘాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని, ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పపట్టిస్తూ నోట్లు ఇచ్చి ఓట్లు కొన్ని కోట్లు దండుకునే నీచ నికృష్ట విష సంస్కృతిని నేడు అమలు తెర పడం మూలాన పేదవారికి ఎన్నికల్లో నిలబడడం కానీ,ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే కమ్యూనిస్టులకు చట్టసభల్లో స్థానాలు తగ్గిపోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో కులం మతం డబ్బు వంటి నీచ నికృష్ట విష సంస్కృతి పోవాలంటే, వెంటనే ప్రపంచంలో సుమారు 40 దేశాల్లో ఉన్న దామాషా ఎన్నికల విధానాన్ని మనదేశంలో నిర్వహిస్తే ప్రజల కొరకు పనిచేసే పార్టీలేవో, ఇప్పుడు కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలే తేలుస్తారని రాజారెడ్డి అన్నారు.జనగామ నియోజకవర్గంలో నేడున్న అస్థిర రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పోటీ చేస్తే మంచిదని కొందరు వ్యక్తులు ప్రజలు ఒత్తిడి తెస్తున్నారని, ఈ విషయము రాష్ట్ర నాయకత్వంతో చర్చించి వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని కార్యకర్తలను రాజారెడ్డి కోరారు, వెంటనే కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం యొక్క నీచ సంస్కృతిని, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియపరచి కమ్యూనిస్టుల త్యాగాలను నీతి నిజాయితీని పోరాటపటిమను వివరిస్తూ గడపగడకు తెలియపరచాలని సూచించారు. అలాగే వెంటనే బూతు కమిటీలు వేసి ఎన్నికలకు సిద్ధం అయ్యే విధంగా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. నియోజకవర్గ కార్యదర్శి ఆకుల శ్రీనివాస మాట్లాడుతూ.... ఏప్రిల్, మే నెల మాసాలు అన్ని వర్గాల ప్రజల్ని సామాజిక శక్తులను సంఘాలను ప్రధానంగా కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి ఎన్నికల ప్రాధాన్యతను వివరించాలని మండల నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్ పాతూరు ప్రశాంత్ చ ల్లుజు మల్లేశం, గుంటి కుమారస్వామి, ఈరి భూమయ్య, నరసింహ చారి, బంటు పాండు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని కాంప్ ఆఫీస్ లో పుష్పగుచ్ఛంతో ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్



# జిపి నిధుల దుర్వినియోగంపై పంచాయతీ అధికారులు

- విధులనే కాకుండా చట్టాలను కూడా దుర్వినియోగం
- అబాసు పాలు చేస్తున్న అధికారులు - ఉన్నతాధికారులు...
- తె.జ.స. జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణలు

**బుగ్గారం ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** దొంగ దొంగ అంటే... భుజాలు తడుముకున్నట్లు ఉంది ""ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల లెక్క"" అని తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారుల కార్యాలయం నుండి తనకు కావాల్సిన సమాచారం కొరకు జగిత్యాలలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.డబ్ల్యూ.ఎస్. కార్యాలయంలో చుక్క గంగారెడ్డి మార్చ్ 17న దరఖాస్తు చేశారు. వెంటనే ధర్మపురి సబ్ డివిజన్ కార్యాలయానికి ఇట్టి సమాచార దరఖాస్తును బదిలీ చేసి చుక్క గంగారెడ్డి



కోరిన సమాచారం మొత్తము సకాలంలో అందజేయాలని ఆదేశించారు. కాగా బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం పై విచారణ కొనసాగుతున్నందున మీ సమాచారం జారీ చేయలేకపోతున్నామని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారి వివేక్ ద్వారా అట్టి దరఖాస్తుకు సంబంధిత ఉన్నతాధికారులు బదులిచ్చారని ఆయన మండిపడ్డారు. తప్పులు చేసిన అధికారులు ఇలాంటి సాకులతో చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. జి.పి. నిధుల దుర్వినియోగంపై పంచాయతీ అధికారులు విచారణ కొనసాగిస్తే ఆర్ డబ్ల్యూ ఎస్ కార్యాలయంలో ఉన్న సమాచారం ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటో అధికారులు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం పై పంచాయతీ అధికారులు గత 14-03-2023 ననే విచారణ జరిపారని తెలిపారు. 2023 ఫిబ్రవరి 27న ఆర్.డబ్ల్యూ.ఎస్. యొక్క ""ఎ.ఈ. వివేక్"" పై పలు ఆరోపణలతో జిల్లా కలెక్టర్ కు తాను పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్. కార్యాలయం నుండి తనకు కావల్సిన సమాచారం తో పాటు తన పిర్యాదు ప్రకారం ఆర్ డబ్ల్యూ ఎస్ 'ఎ.ఈ. వివేక్ ' పై తీసుకున్న చర్యల వివరాలు కావాలని సమాచారం కోరడం జరిగిందని అన్నారు. అదే అధికారి అనగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ.ఈ. వివేక్ చే ఈ తప్పుడు సమాచారం, అసంపూర్తి సమాచారం, ఉద్దేశ్య పూర్వకమైన సమాచారం ఇప్పించడం ఎంతవరకు సబబు అని చుక్క గంగారెడ్డి ఉన్నతాధికారులను ప్రశ్నించారు.

**వీరికీ - వారికీ అస్సలు సంబంధం ఏమిటో....??**

అని ఆయన పలు అనుమానాలను వ్యక్తం చేశారు. అధికారులు, ఉన్నతాధికారులు వారి విధులనే కాకుండా గౌరవ ప్రదమైన చట్టాలను కూడా దుర్వినియోగం చేస్తూ, అబాసుపాలు చేస్తున్నారని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తాను కోరిన పూర్తి సమాచారాన్ని, అలాగే తన పిర్యాదు ప్రకారం ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారి "వివేక్" పై తీసుకున్న చట్టపరమైన చర్యల వివరాలను స.హ. చట్టం ప్రకారం అందించాలని కోరారు. లేనిచో ఈనెల 24న జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు మరోసారి ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**సైదాపూర్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సైధపూర్ బస్టాండ్ లో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పల్ల తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా మండల నూతన కమిటీ ఎన్నుకోవటం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.... భవన నిర్మాణ కార్మికుల చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లో విలీనం చేసి భవన నిర్మాణ కార్మికుల కనీస హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేశారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం రాబోయే రోజుల్లో సైధపూర్ మండల పరిధిలో గ్రామ గ్రామన ఐక్యం చేయడానికి, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడానికి కార్మికులంతా సిద్ధం కావాలని తెలియజేశారు. మండలంలోని పెయింటర్లు ,ఎలక్ట్రీషన్సు, ప్లంబర్స్, మార్బుల్ మరియు టైల్స్ కార్మికులు, వడ్రంగి తదితర భవన నిర్మాణ కార్మికులందరూ సిఐటియూ లో జాయిన్ అయ్యేవిధంగా ఈ మండల కమిటీ కృషి చేయాలని సభ్యులకు సూచించారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కధిరే రమేష్ మాట్లాడుతూ.... భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మోటార్ సైకిల్ ఇస్తామని 2021 మేడే సందర్భంగా హామీ ఇచ్చి వదిలిపెట్టడం జరిగినది వెంటనే ప్రతిభను నిర్మాణ కార్మికుల మోటార్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రతి భవన నిర్మాణ కార్మికునికి మొదటి ప్రాధాన్యతలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని 60 సంవత్సరాలు పైబడిన భవన నిర్మాణ కార్మికునికి ఐదువేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్



చేశారు. మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా 33 మందితో ఎన్నుకోవటం జరిగింది. నూతన మండల అధ్యక్షులుగా పున్న%శీ% రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రసాద్, కోశాధికారిగా సుద్దాల రాజేందర్, ఉపాధ్యక్షులుగా భాష వేణి సంపత్, సజ్జన స్వామి, సుంకరి మల్లన్న, గడిపి రాజు, కదిరే రాజయ్య, పిట్టల రాజు, సహాయ కార్యదర్శిగా కడారి సాయిలు, జల్లి రాజయ్య ,భోయిని శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, బత్తుల రాజయ్య, గడిపే దుర్గ ఎల్లయ్య, రాయి చెట్టు ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గాంధీ హాస్పిటల్‌లో 'నకిలీల గోల'

- మొన్న నకిలీ పీజీ డాక్టర్, నిన్న ఫేక్ నర్సు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో వరసగా వెలుగు చూస్తున్న నకిలీ వైద్య సిబ్బంది భాగోతం కలకలం రేపుతోంది. ఇందులో ఒకరు ఫేక్ పీజీ వైద్యురాలు, మరొకరు ఫేక్ నర్సు.

**గాంధీ ఆసుపత్రి వైద్యాధికారులు, సెక్యూరిటీ సిబ్బంది తెలిపిన వివరాలు ఇవి**

రెండు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రి లోని ఓపీ బ్లాక్ పైన అంతస్తులో ఉన్న పీజీ మహిళా స్టూడెంట్స్ హాస్టల్ లోకి ఓ యువతి ప్రవేశించి హల్చల్ చేసింది. అనుమానం వచ్చిన హాస్టల్ ఇంచార్జీ విచారించగా, సదరు యువతి పీజీ డాక్టర్ కాదని తెలిసింది. సెక్యూరిటీ సిబ్బంది ఆమె దగ్గర ఉన్న వాలెట్ ను చెక్ చేయగా, అందులో పాన్, ఆధార్, ఏటీఎమ్ కార్డులతో పాటు ఓ సిగరేట్ పెట్టే బయటపడింది. ఆధార్ కార్డు ప్రకారం మహారాష్ట్ర లోని నాగపూర్ కు చెందిన ఆర్తి దేవ్ నాని (38) గా తేలింది. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి అప్పగించారు. ఆ తర్వాత ఆమెను ఓ స్వచ్ఛంద సంస్థ షెల్టర్ హెూమ్ కు తరలించారు. ఈ ఘటన మరవక ముందే మరో ఫేక్ నర్సు భాగోతం బయట పడింది. నిన్న రాత్రి ఎమర్జెన్సీ బ్లాక్ లో ఓ పేషంట్ దగ్గరికి వెళ్ళి వస్తున్న నర్సు యూనిఫామ్ లో ఉన్న యువతి ని (25) చూసి అనుమానించిన సీఎంవో కిరణ్ విచారించగా అసలు కథ వెలుగు చూసింది. ఈమె ఫేక్ నర్సుగా తేలింది. రేష్మా పేరుతో గాంధీ ఆసుపత్రి నకిలీ ఐడీ కార్డు కలిగి ఉన్నట్లు విచారణలో తేలింది. వెంటనే చిలకలగూడ పోలీసులకు సదరు ఫేక్ నర్సును అప్పగించగా, పోలీసుల ముందే దుస్తులు విప్పేందుకు ప్రయత్నించగా, ఆమె మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లు భావించిన పోలీసులు ఆమె ఉంటున్న లేడీస్ హాస్టల్ కు తరలించారు. అయితే అక్కడి నుంచి ఆమె ఉడాయించినట్లు సమాచారం.

**నకిలీ వైద్య సిబ్బందితో పేషంట్ల ఆందోళన:**

ఇలా వరసగా ఫేక్ మెడికల్ స్టాఫ్ ఉదంతాలు వెలుగు చూస్తుండటంతో పేషంట్లు కొంత ఆందోళన చెందుతున్నారు. ఎవరో ఫేక్ వాళ్ళు వచ్చి, అచ్చిరాని వైద్యం చేసి వెళితే పేషంట్ల




పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతుంది. గాంధీ ఆవరణలో మరింత సెక్యూరిటీ టైట్ చేసి, అసాంఘిక శక్తులను గాంధీ లోకి ఎంటర్ కానీకుండా చూడా లని పలువురు కోరు తున్నారు. వైద్య సిబ్బంది ముసు గులో గాంధీ మెడికల్ వార్డుల్లోకి ప్రవేశించి , విధ్వంసం చేయడం గాని పేషంట్లకు హాని గాని తలపెడితే ఎలా అని కొందరు ప్రశ్నిస్తున్నారు.




# యశ్ చోప్రా సతీమణి పమేలా కన్నుమూత

బాలీవుడ్ లెజెండరీ డైరక్టర్ యశ్ చోప్రా సతీమణి పమేలా చోప్రా గురువారం రోజు ఉదయం కన్నుమూశారు. ప్రస్తుతం ఆమెకు 74 సంవత్సరాలు. పమేలా చోప్రా సుప్రసిద్ధ భారతీయ నేపథ్య గాయని. పలు సినిమాల్లో పాటలు పాడిన ఆమె యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన కొన్ని చిత్రాలకు సహ నిర్మాతగా వ్యవహరించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె గత 15 రోజులుగా ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందతూ కన్నుమూశారు. వైద్యులు ఆమెకు ఇన్ని రోజులు వెంటిలేటర్‌పై చికిత్సను అందించారు. ఉదయం 11 గంటలకు ముంబైలో ఆమె అంత్యక్రియలు జరిగినట్టుగా కుటుంబ సభ్యులు తెలిపారు. పమేలా 1970లో యశ్ చోప్రాను వివాహం చేసుకుంది. వీరికి ఆదిత్య చోప్రా ,ఉదయ్ చోప్రా అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిద్దరూ ఇండస్ట్రీలోనే కొనసాగుతున్నారు. బాలీవుడ్ లో ఎన్నో గొప్ప సినిమాలు తీసిన యశ్ చోప్రా 2012లో కన్నుమూశారు.



# ఉద్యోగాల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలి

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి డిమాండ్

**మెటుపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** నీళ్లు, నిధులు, నియామకాల కోసం విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ఉద్యోగాలను భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆయా కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తోందని , ఉద్యోగాల భర్తీపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపుగా రెండు లక్షల వరకు ఉద్యోగ ఖాళీలు ఉండగా అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలు అవుతున్నప్పటికి రాష్ట్ర సర్కార్ వాటిని భర్తీ చేయకుండా వివిధ కారణాలతో అడ్డంకులను సృష్టిస్తూ కుంటి సాకులతో వాయిదా వేస్తూ నిరుద్యోగుల ఆశలను ఆడియాశలు చేస్తోందని ఆయన విమర్శించారు. విద్యావంతులైన



నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేదనీ, కానీ తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఇంట్లో మాత్రం ఐదుగురికి ఉద్యోగాలు వచ్చాయనీ, మరీ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఏప్పుడు భర్తీ చేస్తారని శేర్ నర్సారెడ్డి ప్రశ్నించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారనీ, వేలకు వేలు ఖర్చుపెట్టి కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్నారనీ, యూనివర్సిటీలు, లైబ్రరీల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారన్నారు. ఇలాంటి కీలక ప్రస్తుత తరుణంలో నిరుద్యోగుల వయోపరిమితి దాటిపోక ముందే వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని ఉద్యోగ నోటిఫికేషన్లను ప్రకటించి నియామక భర్తీ ప్రక్రియను చేపట్టాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రమాదవశాత్తూ 4 ఎకరాల చెరకు తోట దగ్ధం

**రాయికల్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** రాయికల్ మండల సింగరావు పెట్ గ్రామానికి చెందిన రైతు గాజర్ల రవి గౌడ్ 4 ఎకరాల చెరకు తోట ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదంలో దగ్ధం అయి, 6 లక్షల వరకు పంట నష్ట పోగా ఈరోజు వారి పంట నీ పరిశీలించి, రైతు రవి గౌడ్ ను



పరామర్శించి, ఎమ్మార్వో ఇతర అధికారులతో మాట్లాడి పంట నష్ట నివేదికను ప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని,నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తానని రైతుకు భరోసా ఇచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం గ్రామానికి చెందిన బి అర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆకుల రాజశేకర్ తండ్రి రాజలింగం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పాక్స్ ఛైర్మెన్ రాజలింగం, సర్పంచ్ రాంచందర్ రావు, ఎంపీటీసీ సాగరిక గంగాధర్,మండల కో ఆప్షన్ మోఖీద్ ఎమ్మార్వో ఖయ్యాం, నాయకులు బర్కం మల్లేశం, మోర వెంకటేష్, జలపతిరెడ్డి, అశోక్, వేణు, లక్ష్మన్, దేవయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.

# రాయికల్ ఎస్.ఐ. కిరణ్‌పై ఎస్పీకి ఫిర్యాదు

**రాయికల్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** రాయికల్ ఎస్.ఐ. కిరణ్ పై గురువారం రంజిత్ కుమార్ అనే వ్యక్తి జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ కు ఫిర్యాదు చేశారు. రాయికల్ మండలంలోని ఒడ్డెలింగపూర్ కు చెందిన సూతారి రంజిత్ కుమార్ తన భార్యతో ఉన్న గొడవలో కాంప్రమైజ్ కావడానికి అత్తగారింటికి వెళ్ళానని ఫిర్యాది పేర్కొన్నాడు. అక్కడ చిన్నపాటిగా గొడవ జరగడంతో స్థానికులు డయల్ హండ్రెడ్ ఫోన్ చేశారని అక్కడికి వచ్చిన పోలీసులు స్టేషన్ కు రావాలని చెప్పారని పేర్కొన్నారు. స్టేషన్ కు పోగా అక్కడే ఉన్న డిఎస్పీ సమక్షంలోనే కాంప్రమైజ్ కోసం వచ్చామని గొడవ ఏమీ లేదని పోలీసులకు రంజిత్ కుటుంబీకులు తెలిపారు. అక్కడే ఉన్న డిఎస్పీ సమక్షంలోనే డయల్ హండ్రెడ్ కేసును 2021 క్లోజ్ చేశారన్నారు. ఎవరో ఒకరు సిఫార్స్ తో తిరిగి 2022 లో 8 మందిపై 6 సెక్షన్ల క్రింద చేయని తప్పుకు ఎస్. ఐ. కిరణ్ కేసు నమోదు చేశాడని ఫిర్యాది రంజిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఎస్పీ ని కలవగా డిఎస్పీ తో విచారణ ఆదేశాలు జారి చేసినట్లు సూతారి రంజిత్ కుమార్ పేర్కొన్నారు.

# జనగామలో ఈనెల 27 న స్ట్రీట్ కార్నర్ మీటింగ్

## స్థల పరిశీలన చేసిన పొన్నాల లక్ష్మయ్య

**జనగామ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం జనగామ నియోజకవర్గానికి



వస్తున్న సందర్భంగా జనగామలో ఈనెల 27 న స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. జనగామ పట్టణ చౌరస్తాలో స్థలాన్ని మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పర్యవేక్షించారు. ఆత్మీయ పలకరింపులో భాగంగా జనగామ పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాశెట్టి హరి ప్రముఖులు లక్ష్మణ సింగ్, బిఎన్ మెడికల్ షాప్ రవీందర్ కలిశారు. జనగామ ప్రముఖ వైద్యులు రాజమౌళి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com